RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్, సోమవారం 15 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :18 పేజీలు 8వెల/5 రూ
Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krish-

# పోలీస్‌శాఖలో తెరపైకి 'డిప్యుటేషన్'

**ఎస్సైలు, సీఐలు పదోన్నతి పొందాక రెండేళ్లు తప్పనిసరి**

**ఇతర విభాగాల్లో కొరతను అధిగమించేందుకు కార్యాచరణ**



హైదరాబాద్, డిసెంబర్,14 తరంగాలు: తెలంగాణ పోలీస్‌శాఖలో 'తప్పనిసరి డిప్యుటేషన్' అంశం తెరపైకి వచ్చింది. సివిల్ విభాగంలో ఎస్సైలు, సీఐలుగా పనిచేస్తూ పదోన్నతి పొందే అధికారులు తప్పనిసరిగా డిప్యుటేషన్ ఆర్గనైజేషన్‌లలో పనిచేయాలంటూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. 2011 ఆగస్టులో హెూంశాఖ ఇచ్చిన ఉత్తర్వుల వివరాలు 2లో..

**రాజ్యాంగాన్ని రద్దు చేయాలని**

# భాజపా చూస్తోంది

**ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలాన్ని అమలుకు పన్నాగం**

**రాహుల్‌గాంధీ పోరాటంలో కలిసి సాగేందుకు తెలంగాణ సిద్ధం**

**ఢిల్లీలో ఓటు చోరీ గద్దీ ఛోడ్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, డిసెంబర్,14 తరంగాలు: ఎస్ఐఆర్( ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) పేరుతో తొలుత ఓటరు కార్డు తొలగిస్తారు.. ఆ తర్వాత ఆధార్, రేషన్ కార్డులు రద్దు చేస్తారు, ఆపై వాళ్లకున్న హక్కులన్నీ గుంజుకుంటా రు.. చివరకు రాజ్యాంగాన్ని కూడా రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజ మెత్తారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత అందరిపై ఉందని అన్నారుఆదివారం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'ఓటు చోరీ గద్దీ ఛోడ్' పేరుతో నిర్వహించిన ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ రాజ్యాంగ రచన సమయంలో .. చట్ట సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు విషయంపై చర్చిస్తున్నప్పుడు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త ఎంఎస్ గోల్వాల్కర్ వివరాలు 2లో..



# సిడ్నీపై ముష్కరుల పంజా

**బాండీ బీచ్‌లో విచక్షణారహితంగా కాల్పులు**

**యూదుల వేడుకలో ఘటన**

**11మంది మృతి.. 29మందికి గాయాలు**

**ఒక షూటర్ హతం.. మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ముష్కరుల్లో ఒకరు సిడ్నీకి చెందిన నవీద్ అక్రమ్‌గా గుర్తింపు**

**ఇది ఉగ్రవాద చర్య : ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్**

సిడ్నీ, డిసెంబర్,14 తరంగాలు:: ఆస్ట్రేలియాలోని సిడ్నీలో కాల్పుల కలకలం రేగింది. ప్రఖ్యాత పర్యాటక ప్రాంతమైన బాండీ బీచ్‌లో ఆదివారం సాయంత్రం ఇద్దరు ముష్కరులు షాట్‌గన్స్‌తో హనుక్కా వేడుక జరుపుకుంటున్న యూదులపై కాల్పులు జరపడంతో పిల్లలు, ఒక పోలీసు అధికారి సహా మొత్తం 11 మంది మరణించారు. భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో ఉగ్రవాది కూడా హతమవ్వగా ఇద్దరు పోలీసులతో కలిపి 29మంది గాయపడ్డారమరో ఉగ్రవాదితో పాటు అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాల్పుల ఘటనతో అప్రమత్తమైన పోలీసులు, భారీ భద్రతను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రజలు అటువైపు రావొద్దని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 6:45 గంటల సమయంలో బాండీ బీచ్‌లో పలువురిపై కాల్పులు జరిగాయని సమాచారం అందడంతో న్యూ సౌత్ వేల్స్ అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారికి వివరాలు 2లో..

# ఢిల్లీలో ప్రమాద ఘంటికలు

**అంత్యంత ప్రమాదకర స్థాయిలో వాయు కాలుష్యం**

**-వాయు నాణ్యతసూచీ 500కి చేరువ-నాలుగో దశ ఆంక్షలు**


ఢిల్లీ, డిసెంబర్,14 తరంగాలు: దేశ రాజధాని ఢిల్లీని పొగమంచు కప్పేసింది. రాజధాని దాని పరిసర ప్రాం తాల్లో వాయు నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోయింది. దట్టమైన పొగ మంచు, మబ్బులతో నగరం నిండిపోయింది. కాలుష్యం తీవ్రమ వడంతో, అధికారులు పరిస్థితిని ఎదుర్కొనేందుకు అత్యవసరంగా నాలుగో దశ అత్యవసర చర్యల ప్రణాళికను అమలు చేస్తున్నారు. ఢిల్లీలో సగటు గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) ఆదివారం ఉదయం 461గా నమోదైందికాలుష్యం పెరగడంతో దట్టమైన పొగమంచు నగరంలో అలుము కుంది. దీనివల్ల ఉదయం వేళల్లో రోడ్లపై కనిపించే సామర్థ్యం చాలా తగ్గిపోయింది. కొన్ని ప్రాంతాల్లో సున్నాకు పడిపోవడంతో, ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కూడా తక్కువ సామర్థ్యానికి సంబంధించిన జాగ్రత్తలను పాటించాల్సి వివరాలు 2లో..



**రెండో విడత కౌంటింగ్..**

# ఆధిక్యంలో కాంగ్రెస్

- రెండో స్థానంలోనే బీఆర్ఎస్ మూడో స్థానంలో స్వతంత్రులు
- నాలుగో స్థానానికే పరిమితమైన బీజేపీ
- 85.86 శాతం పోలింగ్
- 91.72 శాతంతో మొదటి స్థానంలో యాదాద్రి
- అత్యల్పంగా 76.71 శాతంతో నిజామాబాద్
- మొదటి, రెండు విడతల్లోనూ యాదాద్రి టాప్



2లో..

# రంగంలోకి కేసీఆర్

**19న తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం**


**సాగునీటి ప్రాజెక్టులు, తదుపరి ప్రజా ఉద్యమాలపై చర్చ**

**కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం దేబరించడం బాధాకరమనే వ్యాఖ్యలు**

**రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమే అవుతుందని అభిప్రాయం**

**తెలంగాణకు మరోసారి ప్రత్యక్ష పోరాటాలే శరణ్యం**

**ఉద్యమ స్వరూపానికి శ్రీకారం చుట్టేలా కేసీఆర్ సమావేశం**



హైదరాబాద్, డిసెంబర్,14 తరంగాలు: 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచే పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరలోనే తెలంగాణ భవన్‌కు రానున్నారు. ఎప్పటికప్పుడు ఆయా రాజకీయ పరిణామాలపై ఆరా తీస్తున్న కేసీఆర్ స్వయంగా తెలంగాణ భవన్‌కు రానుండ టంతో ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో రైతుల నీటి హక్కులపై ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ సమాయత్తమవుతోంది.కేసీఆర్ అధ్యక్షతన వివరాలు 2లో..

# ఎగుమతుల్లో దక్షిణాది ముందడుగు

**పుంజుకుంటున్న తమిళనాడు, తెలంగాణ**

**వెనుకబడిన గుజరాత్, మహారాష్ట్ర**



2లో..

# ప్రజాస్వామ్య విలువలకు పాతర

**బిజెపి సేవకులుగా ఇసి కమిషనర్లు**

**సత్యం, అహింసా మార్గాల్లోనే పోరాటం**

**'ఓటు చోర్..గద్దీ చోడ్' బహిరంగసభలో రాహుల్ గాంధీ**




-న్యూఢిల్లీ బ్యూరో : కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తోందని, ఎన్నికల కమిషనర్లు బిజెపి సేవకులుగా పనిచేస్తున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని, ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక ఉన్మాదాన్ని ఎదుర్కొనేందుకు సత్యం, అహింస మార్గాల్లోనే తమ పోరాటం సాగించి ఓడించి తీరుతామని ఆయన ఉద్ఘాటించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ నేపథ్యంలోనూ, వివిధ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడి బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనిచేస్తున్న తీరును ఇదివరకే వివిధ రూపాల్లో రాహుల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన బీహార్ శాసనసభ ఎన్నికల్లోనూ ఇలాంటి అక్రమాలకు పాల్పడ్డారనే విమర్శలు నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యాన ఆదివారం న్యూఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో 'ఓటు చోర్ ..గద్దీ చోడ్' (ఓట్ల దొంగా..పీఠం దిగిపో) పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ కార్యక్రమంల వివరాలు 2లో..

**మావోయిస్టుల ప్రభావం**

# తగ్గిపోయింది

**ఆర్థికంగా బాగా దెబ్బతీశాం**

**కేంద్ర ప్రభుత్వ ప్రకటన**





2లో..

# రెండో విడత కౌంటింగ్.. ఆధిక్యంలో కాంగ్రెస్

హైదరాబాద్, డిసెంబర్ 14 (విజయక్రాంతి): మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో పైచేయి సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ.. రెండో విడతలోనూ సత్తా చాటింది. ఆదివారం జరిగిన ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను హస్తగతం చేసుకుని రాష్ట్రంలో తిరుగులేదని చాటి చెప్పింది. రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. మొదటి విడత కంటే ఒక శాతానికి పైగా ఎక్కువగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటి విడతలో 84.28 శాతం నమోదవగా, రెండో విడతలో 85.86 శాతం ఓట్లు నమోదయినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది అత్యధికం గా యాదాద్రి జిల్లాలో 91.72 శాతం, రెండో స్థానంలో 91.21 శాతంతో ఖమ్మం జిల్లా నిలిచింది. ఇక అత్యల్పంగా నిజమాబాద్‌లో 76.71 శాతం ఓట్లు పోలైనట్లు తెలిపారు. రెండో విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 37,562 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండో విడతలోనూ యాదాద్రి మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా 3,834 సర్పంచి పదవులకు 12,960 మంది అభ్యర్థులు పోటీ పడ్డాం27,628 వార్డులకు గాను 65,455 మంది బరిలో నిలిచారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరిగింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమైంది. రెండోవిడత పంచాయతీ పోరులోనూ కాంగ్రెస్ పార్టీనే సత్తా చాటింది. మెజార్టీ స్థానాలను హస్తగతం చేసుకుంది. రెండో విడతలో మొత్తం 4,332 సర్పంచ్ స్థానాలకు గాను 415 ఏకగ్రీవం కావడంతో మిగతా 3,911 సర్పించ్ స్థానాలకు ఎన్నికలు జరిగాయివార్డుల్లో 38,322కి గాను 8,304 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. 29,917 వార్డులకు ఎన్నికలు జరిగాయి. తొలి విడతలో మోజా ర్టీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్.. రెండో విడతలోనూ అదే ఒరవడిని కొనసాగించింది. బీఆర్ఎస్ పార్టీ రెండో దఫాలోనూ రెండో స్థానంతోనే సరిపెట్టుకున్నది. మూడో స్థానంలో స్వతంత్రులు గెలుపొందగా, బీజేపీ మరోసారి నాలుగో స్థానానికే పరిమితమైందిఅయితే చాలా గ్రామాల్లో అధికార కాంగ్రెస్ ఒకటి, రెండు ఓట్లతో పాటు పదుల సంఖ్య మెజార్టీతో గెలుపొందిన గ్రామాలు చాలానే ఉన్నాయి. మరికొన్ని గ్రామాల్లో ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు రావడంతో డ్రా లో గెలుపొందిన వారిని సర్పంచ్‌గా ఎన్నికల రిటర్నింగ్ అధికారకులు ప్రకటించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు పంచాయతీల్లో గట్టి పోటీ ఇస్తామనుకున్నప్పటికి సగం స్థానాలకే పరిమిత మైంది. బీజేపీ మాత్రం తాము ఊహించినదానికంటే ఎక్కువగానే పంచాయతీల ఫలితాలు వచ్చాయని చెపుతున్నారు.

జిల్లాల వారిగా పోలింగ్ శాతం..

నిజామాబాద్ - 76.71, జగిత్యాల - 78.34, భద్రాద్రి కొత్తగూడెం- 82.65, నిర్మల్ - 82.67, వికారాబాద్ - 82.72, ములుగు- 82.93, నాగర్‌కర్నూల్ - 83. 98, పెద్దపల్లి - 84.15, నారాయణపేట్ - 84.38, రాజన్నసిరిసిల్ల - 84.41, మంచిర్యాల్ - 84.59, మహబూబాబాద్ - 85. 05, జయశంకర్ భూపాలపల్లి - 85.25, రంగారెడ్డి- 85.30, కామారెడ్డి- 86.08, కరీంనగర్ - 86.58, మహబూబ్‌నగర్ - 86.62, ఆసిఫాబాద్ - 86.63, ఆదిలాబాద్ - 86.68, సంగారెడ్డి - 86.96, వనపర్తి - 87.05, జోగులాంబ గద్వాల - 87.08, హన్మకొండ - 87.34, వరంగల్ - 88.11, సిద్దిపేట - 88.36, జనగాం - 88.52, నల్లగొండ - 88.74, మెదక్ - 88.80, సూర్యాపేట - 89.55, ఖమ్మం - 91.21, యాదాద్రి భువనగిరి - 91.72 శాతం ఓటింగ్ నమోదంది.ప్రజల విశ్వాసానికి నిదర్శనపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులు మెజార్టీగా విజయం సాధించడంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులే గెలవడం కాంగ్రెస్ ప్రభుత్వ విశ్వాసానికి నిదర్శనమన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటాయన్నారుఈ ఎన్నికలను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమని ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం-, అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం ఆయన వ్యాఖ్యానించారు.

# రంగంలోకి కేసీఆర్

మొదటి పేజి తరువాయి

డిసెంబర్ 19వ తేదీన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం కానుంది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. కృష్ణా, గోదావరి జలాలతోపాటు సాగునీటి ప్రాజెక్టులపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపింది. అంతేకాకుండా.. తదుపరి నిర్మించబోయే తెలంగాణ ప్రజా ఉద్యమాలకు సంబంధించి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో లోతుగా చర్చించనుందిపాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 91 టీఎంసీలు కేటాయిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కేవలం 45 టీఎంసీలు ఇస్తే చాలని కేంద్రం ముందు దేబరించడం బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడుతోంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 45 టీఎంసీలకు అంగీకరిస్తూ కేంద్రం వద్ద మోకరిల్లడం రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని బీఆర్ఎస్ భావిస్తోంరాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరన్నట్లుగా ఉందని బీఆర్ఎస్ చెబుతోంది. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ ప్రజల రైతాంగ ప్రయోజనాలు దెబ్బతింటున్న నేపథ్యంలో తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా ఒక్కరూ మాట్లాడడం లేదని వ్యాఖ్యానిస్తోంది. బీజేపీ.. తెలంగాణ ప్రయోజనాలను గండి కొడుతున్నట్లుగా ఉందని స్పష్టమవుతున్నదని బీఆర్ఎస్ చెబుతోంది.తెలంగాణ రాష్ట్రానికి సాగునీటి విషయంలో కాదు.. కావేరి తదితర నదుల అనుసంధానం పేరుతో ఆంధ్ర రాష్ట్ర జల దోపిడీకి సహకరిస్తున్న బీజేపీ విధానాన్ని ఎదుర్కోవాలంటే.. తెలంగాణ సమాజం మరోసారి ప్రత్యక్ష పోరాటాలే శరణ్యమని కేసీఆర్ భావిస్తున్నారుమూడోసారి అధికారంలోకి వస్తే...2023 ఏడాది జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చి ఉంటే.. ఈ పాటికి పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి నీళ్లు అందడం ద్వారా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజలకు ప్రయోజనాలు అందేవని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. కానీ ప్రస్తుతం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మూడు జిల్లాల ప్రయోజనాల పట్ల పూర్తి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం వల్ల పూచిక పుల్లంత పని కూడా చేయలేక పోవడంతో ఆ ప్రాంత ప్రజలు, రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ అగ్రనాయకత్వం ఆవేదన వ్యక్తం చేస్తుందిఈ ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు గడిచినా, తెలంగాణ రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తుండడంపై ఇంకా తెలంగాణ సమాజం మౌనం వహించ జాలకూడదని ఆ పార్టీ అభిప్రాయపడుతుంది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, కృష్ణా జలాల్లో కేవలం 45 టీఎంసీలు ఒప్పుకోవడం అనేది ఘోరమని అభివర్ణించింది. సాగునీరు తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను కాపాడే విషయంలో బీఆర్ఎస్ రాజీ పడబోదని ఆ పార్టీ స్పష్టం చేసింకేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఈ కీలక అంశాలపై కూలంకుషంగా చర్చ జరగనుంది. అలాగే అందుకు అనుగుణంగా చేపట్టబోయే ప్రజా ఉద్యమాల నిర్మాణం, అనుసరించాల్సిన కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణం, జలాల కేటాయింపు, గోదావరి కృష్ణా జలాల విషయంతోపాటు ఆంధ్ర జల దోపిడీపై పోరాడేందుకు..ఒక ఉద్యమ స్వరూపానికి ఈ సమావేశంలో శ్రీకారం చుట్టనున్నారుపోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ పేరు మార్చి నల్లమల సాగర్‌ప్రాజెక్ట్‌గా ఏపీ ప్రభుత్వం తన వంతు ప్రయత్నాలు చేపట్టిందంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖకు రాసిన లేఖ సైతం వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతుల నీటి హక్కులపై పోరు చేయాలని బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది.

# రాజ్యాంగాన్ని రద్దు చేయాలని భాజపా చూస్తోంది

మొదటి పేజి తరువాయి

తదితరు లు.. వారికి ఓటు హక్కు ఇవ్వొద్దని చెప్పారని సీఎం గుర్తుచేశారు.కానీ, గాంధీ, అంబేద్కర్ వారికి ఓటు హక్కు కల్పించినందునే ఈ దేశంలో ప్రభుత్వ ఏర్పాటు లో భాగస్వాములవుతున్నారని సీఎం తెలిపారు. ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలంతో ఉన్న ప్రధాని నరేంద్రమోదీ, అమిత్‌షా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పా టు చేసిన తర్వాత వారి భావజాలాన్ని అమలు చేసేందుకే పార్లమెంట్‌లో 400 సీట్లు కావాలని కోరుకున్నారని విమర్శించారు. బీజేపీకి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని రాహుల్‌గాంధీ చెప్పడంతోనే దేశ ప్రజలు ఆ పార్టీకి గత ఎన్నికల్లో 240 సీట్లకు పరిమితం చేశారని పేర్కొన్నారుఅందువల్లే ఇవాళ రాజ్యాంగం, రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. అందుకే ఎస్ఐఆర్ పేరుతో బీజేపీ మళ్లీ ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. నాడు పేద లు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీల కోసం గాంధీ, అంబేద్కర్ నిలబడినట్లే .. ఇప్పుడు రాహుల్‌గాంధీ , మల్లికార్జున ఖర్గే నిలు స్తున్నారని, వారికి మనందరం అండగా నిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సర్కు వ్యతిరే కంగా రాహుల్‌గాంధీ చేసే పోరాటంలో కలిసి సాగేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని, దేశ ప్రజలంతా కలిసి రావాలని సీఎం కోరారు.

# ఢిల్లీలో ప్రమాద ఘంటికలు

మొదటి పేజి తరువాయి

వచ్చింది. గాలి నాణ్యత అకస్మాత్తుగా క్షీణించడానికి వాతావరణ పరిస్థితులే ప్రధాన కారణమని కాలుష్య నిర్వహణ సంఘం తెలిపింది. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి, నాలుగో దశ ఆంక్షలను తక్షణమే అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు.అత్యవసర సేవలు అందించే వాహనాలు, నిత్యావసర వస్తువుల ట్రక్కులు మిన హా, పాత తరహా డీజిల్ ట్రక్కుల ప్రవేశాన్ని ఢిల్లీలో నిషేధించారు. రహదారులు, వంతెనల వంటి ప్రభుత్వ నిర్మాణాలతో సహా అన్ని రకాల నిర్మాణ, కూల్చివేత పనులను నిషేధించారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు, పదకొండో తరగతి విద్యార్థులకు శారీరక, ఆన్‌లైన్ తరగతులు కలిపి నిర్వహించా లని ప్రభుత్వాలు ఆదేశించాయి.

# ఎగుమతుల్లో దక్షిణాది ముందడుగు

న్యూఢిల్లీ : దేశం నుంచి జరుగుతున్న ఎగుమతుల్లో నయా ట్రెండ్ కన్పిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తమిళనాడు, తెలంగాణ నుంచి గణనీయంగా ఎగుమతులు జరిగాయి. అదే సమయంలో ఉత్తరాదిలోని గుజరాత్, మహారాష్ట్ర నుంచి ఎగుమతులు పడిపోయాయి. అయినప్పటికీ ఇప్పటికీ గుజరాత్ నుంచే అధిక ఎగుమతులు జరుగుతుండడం గమనార్హం. ఎగుమతి విలువలో తమిళనాడు 19.6 శాతం, తెలంగాణ 36.3 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నాయి. సంప్రదాయపరంగా చూస్తే మహారాష్ట్ర, గుజరాత్ నుంచి ఎక్కువగా ఎగుమతులు జరుగుతుంటాయి. అయితే గత ఆర్థిక సంవత్సరంలో గుజరాత్ ఎగుమతుల విలువ మొత్తంగా చూస్తే ఇప్పటికీ ఎగుమతుల్లో గుజరాత్‌దే అగ్రస్థానం. ఆర్‌బిఐ డేటా ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో ఆ రాష్ట్రం నుంచి 116.3 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఎగుమతులు జరిగాయి. అయితే 2023-24లో జరిగిన 134.4 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఎగుమతులతో పోలిస్తే ఇది 18 బిలియన్ డాలర్లు తక్కువ. తమిళనాడు నుంచి 2023-24లో 43.6 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఎగుమతులు జరగ్గా గత ఏడాది ఏకంగా 52.1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన శాతం వృద్ధి కన్పించింది. 2021-22లో ఆ రాష్ట్రం నుంచి 26.15 బిలియన్ గడచిన ఐదు సంవత్సరాల కాలంలో దక్షిణాది రాష్ట్రమైన తెలంగాణ విషయానికి వస్తే 2023-24లో జరిగిన ఎగుమతుల విలువ 14 బిలియన్ డాలర్లు. అది గత ఆర్థిక సంవత్సరంలో 19.1 బిలియన్ డాలర్లకు%ొ%అంటే 36.3 శాతం పెరిగింది. 2020-21లో జరిగిన ఎగుమతుల విలువ 8.7 బిలియన్ డాలర్లతో వస్తువులకు తెలంగాస హబ్‌గా కొనసాగుతుండగా తమిళనాడులో ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించిన కొత్త పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. ఎగుమతుల విషయానికి వస్తే తమిళనాడు, తెలంగాణ, కర్నాటక, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ మంచి పురోగతి సాధిస్తున్నాయి.

# పోలీస్‌శాఖలో తెరపైకి 'డిప్యుటేషన్'

మొదటి పేజి తరువాయి

ప్రకారం సివిల్ ఎస్సై పదోన్నతి పొందితే మూడేళ్లపాటు.. సివిల్ సీఐ పదోన్నతి పొందితే రెండేళ్లపాటు డిప్యుటేషన్‌పై ఇతర విభాగాల్లో పనిచేయాలి. 2017లో ఈ పరిమితిని తగ్గించారు. సివిల్ ఎస్సైలు పదోన్నతి పొందిన అనంతరం రెండేళ్లు మాత్రమే పనిచేస్తే సరిపోతుందని ఉత్తర్వులిచ్చారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఎన్నికల బందోబస్తు.. జిల్లాల పునర్వ్యవస్థీకరణ.. కొవిడ్.. 2018 నాటి రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు కొత్తగా లోకల్ క్యాడర్ ఏర్పాటు అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎప్పటికప్పుడు ఈ ఉత్తర్వుల నుంచి మినహాయింపు ఇచ్చారు. దీని కారణంగా ఎస్సైలు, సీఐలు పదోన్నతులు పొందిన ప్రతిసారీ 'తప్పనిసరి డిప్యుటేషన్' అంశాన్ని వాయిదా వేస్తూ వచ్చారు.

ప్రస్తుత 'ప్యానల్ సంవత్సరం' నుంచే డిప్యుటేషన్ విభాగాల్లో పదోన్నతి పొందిన ఎస్సైలు, సీఐలు రెండేళ్లపాటు తప్పనిసరిగా పనిచేయాలని డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు మల్టీజోన్-1, 2 ఐజీలతోపాటు ఆయా జోన్ల డీఐజీలు తమ పరిధిలో ఖాళీల వివరాలతో నివేదిక రూపొందించాలన్నారు. అలా వెళ్లేందుకు సుముఖంగా లేని ఎస్సైలు, సీఐలను పదోన్నతుల విషయంలో పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. పదోన్నతుల అనంతరం ఇప్పటికే డిప్యుటేషన్ పూర్తి చేసుకున్న అధికారులకు సివిల్ విభాగంలో పోస్టింగ్ ఇచ్చేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

# ప్రజాస్వామ్య విలువలకు పాతర

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వదేరా, సచిన్ పైలట్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేంద్ర హుడా, లోక్‌సభలో కాంగ్రెస్ ఉపనేత గౌరవ్ గొగోరు, నాయకులు కెసి వేణుగోపాల్ తదితరులు పాల్గన్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ. .ఎన్నికల సంఘంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి బిజెపి సేవలో తరిస్తున్నారని పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలో బిజెపి, దాని కూటమి ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు ఓటర్లకు రూ.10,000 చొప్పున బదిలీ చేస్తున్నా..ఇసి మిన్నకుండిపోయిందన్నారు. ప్రజాస్వామ్య విలువలకు పాతరేసిందన్నారు. ఈ నేపథ్యంలో సత్యం, అహింస మార్గాల్లోనే తమ పోరాటం కొనసాగిస్తామని, బిజెపిని, ఆర్ఎస్ఎస్‌ను ఓడించితీరుతామని ఆయన చెప్పారు. ప్రస్తుతం మోడీ-ఆర్ఎస్ఎస్ అధికార అంధకారంలో మునిపోయారని, అందుకనే యథేశ్చగా ఓట్ల దొంగతనానికి పాల్పడుతూ అధికార పీఠాలకు హత్తుకుపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఓట్ల దొంగల్లారో..పీఠాన్ని వదిలివెళ్లండి..లేదంటే ప్రజాపోరుతో గద్దె దింపుతాం' అంటూ రాహుల్ నినదించారు. ప్రపంచంలోని ప్రతి మతం సత్యమే ప్రధానమని చెబుతుంటే..ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ మాత్రం.. 'ప్రపంచం సత్యం వైపు చూడదు.. అధికారం వైపే చూస్తుంది..అధికారం ఉన్నవాడినే గౌరవిస్తుంది' అంటున్నారని, అధికార గర్వంతో ఏమి మాట్లాడుతున్నారో కూడా వారికి తెలియడం లేదని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఐడియాలజీ ఆఫ్ ఇండియా, ఐడియాలజీ ఆఫ్ హిందూయిజం' తమ సిద్ధాంతమన్నారు. ఆర్ఎస్ఎస్‌ను, మోడీ, అమిత్ షా ద్వయాన్ని సత్యంతోనే ఓడిద్దామని రాహుల్ పిలుపునిచ్చారు.

అధికారం నుండి తొలగించాలి: ఖర్గే

రాజ్యాంగాన్ని, పౌరులకు అది ఇచ్చిన ఓటు హక్కును కాపాడుకునేందుకు ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నవారిని ఓడించడమే మార్గమని ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం 'దేశాన్ని అంతం చేస్తుంది' అని పేర్కొన్నారు. బిజెపి వాళ్లే అసలైన దేశ ద్రోహులని, వీరిని అధికారం నుంచి తొలగించాల్సిందేనని అన్నారు.

నిష్పాక్షికత లేని ఎన్నికలు : ప్రియాంక గాంధీ

దేశంలో ఎన్నికలు నిష్పాక్షికంగా నిర్వహించడం లేదని, ప్రక్రియ ప్రతి దశలోనూ అనుమానం చుట్టుముట్టిందని వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను పక్కా ప్రణాళికతో నీరుగారుస్తున్నారని ఆమె వాపోయారు. బీహార్‌లో ఎన్నికల పరాజయాలతో నిరాశ చెందవద్దని, ఫలితాలను తారుమారు చేశారని ఆమె పేర్కొన్నారు. ఇవిఎంలు కాకుండా బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహిస్తే బిజెపి వాళ్లు ఎప్పటికీ గెలవలేరని ఆమె పేర్కొన్నారు.

రేషన్ కార్డులూ తొలగించేస్తారు : రేవంత్ రెడ్డి

ఎస్ఐఆర్‌తో ఇప్పుడు ఓటు హక్కును తొలగిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఇలాగే కొనసాగితే పేదలకు రేషన్ కార్డు కూడా ఉండనివ్వరని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. 'రాజ్యాంగ రచన సమయంలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు విషయమై చర్చ చర్చిస్తున్నప్పుడు ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ ఈ తరగతులకు ఓటు హక్కు ఇవ్వవద్దన్నారు. కానీ.. మహాత్మా గాంధీ, అంబేద్కర్ పేదలకు ఓటు హక్కు కల్పించి దేశంలో ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇచ్చారు' అని రేవంత్ గుర్తు చేశారు. ఇప్పుడు ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలంతో ఉన్న నరేంద్ర మోడీ, అమిత్ షా ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత ఎస్ఐఆర్ పేరుతో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదల ఓట్లు తొలగించే పనిలోపడ్డారని విమర్శించారు.

# మావోయిస్టుల ప్రభావం తగ్గిపోయింది

న్యూఢిల్లీ : దేశంలో మావోయిస్టుల ప్రభావం బాగా తగ్గిపోయిందని, వారి ఆర్థిఖ మూలాలను కూడా దెబ్బతీశామని కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. గడచిన 11 సంవత్సరాల కాలంలో పలు భద్రతా సంస్థలు మావోయిస్టులను ఆర్థికంగా దెబ్బతీశాయని, రూ.92 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నాయని, వారి సమాచార యుద్ధ వ్యవస్థలలోకి ప్రవేశించి వాటిని తీవ్రంగా నియంత్రించడం ద్వారా అర్బన్ నక్సల్స్‌కు నైతిక, మానసిక నష్టాన్ని కలిగించాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 'ఎన్ఐఏలో మావోయిస్టులకు వ్యతిరేకంగా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంతో అది రూ.40 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. రాష్ట్రాలు మరో రూ.40 కోట్లకు పైగా స్వాధీనం చేసుకున్నాయి. రూ.12 కోట్లను ఈడీ జప్తు చేసింది. ఏకకాలంలో తీసుకున్న చర్యల కారణంగా అర్బన్ నక్సల్స్ నైతికంగా, మానసికంగా నష్టపోయారు' అని వివరించింది.ō2014లో దేశంలో మావోయిస్టు ప్రభావానికి తీవ్రంగా గురైన జిల్లాలు 36 ఉండగా ఈ ఏడాది వాటి సంఖ్య మూడుకు తగ్గిందని కేంద్రం చెప్పింది. భద్రతా బలగాల ఆపరేషన్లలో ఈ ఏడాది ఇప్పటి వరకూ 317 మంది మావోయిస్టులు మరణించారని, 862 మంది అరెస్టయ్యారని, 1,973 మంది లంగిపోయారని పేర్కొంది. గత సంవత్సరం ఒక కేంద్ర కమిటీ సభ్యుడు, ఈ ఏడాది ఐదుగురు సహా మొత్తం 28 మంది కీలక మావోయిస్టు నేతలు లంగిపోవడమో, అరెస్టవడమో లేదా ఎన్‌కౌంటర్లలో చనిపోవడమో జరిగిందని వివరించింది.'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో 27 మంది మావోయిస్టులు చనిపోయారు. మే 23న బీజపూర్‌లో 24 మంది లంగిపోయారు. అక్టోబరులో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో 258 మంది లంగిపోయారు. వీరిలో పది మంది సీనియర్ నేతలు. 2014లో దేశంలో మావోయిస్టు ప్రభావిత జిల్లాలు 126 ఉంటే ఇప్పుడు 11 మాత్రమే ఉన్నాయి. గత పది సంవత్సరాలలో పటిష్టవంతమైన పోలీస్ స్టేషన్ల సంఖ్య 66 నుంచి 586కు పెరిగింది. దేశంలో తీవ్రవాద సంబంధమైన ఘటనల సంఖ్య తగ్గింది. 2013లో 76 జిల్లాల్లో 330 ఘటనలు నమోదు కాగా ఈ ఏడాది జూన్ నాటికి 22 జిల్లాల్లో 52 ఘటనలు నమోదయ్యాయి.

# సిడ్నీపై ముష్కరుల పంజా

మొదటి పేజి తరువాయి

ప్రథమ చికిత్స అందించి, సమీపంలోని ఆసుపత్రులకు తరలించారుకాల్పుల శబ్దాలు, పోలీసు సైరన్లతో బాండీ బీచ్ ప్రాంతం దద్దరిల్లింది. ప్రాణభయంతో పర్యాటకులు, స్థానికులు పరుగులు తీస్తున్న దృశ్యాలతో కూడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నల్ల దుస్తులు ధరించిన ఇద్దరు వ్యక్తులు బాండీ బీచ్‌లోని ఒక బ్రిడ్జి వద్ద కాల్పులు జరిపినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం పోలీసులు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించారు. బీచ్‌లో విచ్చలవిడిగా కాల్పులు జరుపుతున్న దుండగుడితో స్థానిక పౌరుడు అడ్డుకున్న వీడియో కూడా వైరల్ అవుతోంసిడ్నీలోని బోండి బీచ్‌లో జరిగిన ఘోరమైన సామూహిక కాల్పుల్లో పాల్గొన్న ముష్కరుల్లో ఒకరు సిడ్నీలోని బోనిరిగ్లోనికి చెందిన 24 ఏళ్ల నవీద్ అక్రమ్‌గా గుర్తించారు. ఇటీవలి కాలంలో ఆస్ట్రేలియాలో జరిగిన ఘోరమైన దాడుల్లో ఒకదానిపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నవీద్ అక్రమ్ ఇంటిపై పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి ప్రస్తుతం అనుమానితుడిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు న్యూ సౌత్‌వేల్స్ పోలీసులు ప్రకటించారు. ఇది ఉగ్రవాద చర్యగా ప్రకటిస్తూ ఈ ప్రాంతంలో పోలీస్ ఆపరేషన్ కొనసాగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించించారు.కాల్పుల ఘటన దిగ్భ్రాంతికరం బాండీ బీచ్ సమీపంలో జరిగిన కాల్పుల ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ అన్నారు. ఇది విధ్వంసకర ఉగ్రవాద చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ దృశ్యాలు అత్యంత షాకింగా, కలవరపరిచేలా ఉన్నాయని పేర్కొన్నారు.' ప్రాణాలనుఒక్కరికీ నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. నేను ఇప్పుడే భద్రతా దళాల అధికారులతో మాట్లాడాను. మరింత సమాచారం ధ్రువీకరించుకున్న తర్వాత పూర్తి వివరాలు అందిస్తాము. పరిసర ప్రాంతాల ప్రజలు పోలీసుల సూచనలను పాటించాలని స్థలంలో పోలీస్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని, ప్రజలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని న్యూ సౌత్ వేల్స్ పోలీసులు సూచించారు. వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్ వద్ద, యూదుల పండుగ హనుక్కా తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిని లక్ష్యంగా చేసుకుని భారత ప్రజల తరఫున, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

# ప్రశాంతంగా ముగిసిన రెండో విడత పోలింగ్

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 14 తరంగాలు :**
జిల్లాలో జరుగుతున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు, తీర్థాల, గోళ్ళ పాడు, ముదిగొండ, నేలకొడపల్లి, ముజ్జిగుడెం ,రాజేశ్వరపురం, కూసుమంచి, జల్లేపల్లి, దమ్మాయిగూడెం, తిరుమలాయపాలెం గ్రామాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీంచారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కునువినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు ఎన్నికల అధికారులు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షించారని అన్నారు. ఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలో ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎక్కువ మందిని గుంపులుగా లేకుండా చర్యలు



తీసుకున్నారు. ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందస్తుగానే బైండోవర్ చేసినట్లు తెలిపారు.

## ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజను పరామర్శించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 14 తరంగాలు :**
ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ నివాసంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. మేయర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మేయర్ కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడారు. వారితోపాటు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ చౌదరి,మందడపు మనోహర్ లక్ష్మి, మిక్కిలినేని నరేంద్ర, సుధాకర్,నరాల నరేష్, కృష్ణ,తదితరులు ఉన్నారు.

## మృతురాలు నూనె చిన్నమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

**టిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ భావండ్ల మంజుల మధు.**



కల్వకుర్తి. డిసెంబర్ 14. తరంగాలు ప్రతినిధి
కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ 21వ వార్డులో అనారోగ్యంతో మరణించిన నూనె చెన్నమ్మ కుటుంబానికి భరోసా కల్పించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ భావండ్ల మంజుల మధు. ఆమె చనిపోయిన విషయం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఆయన అనారోగ్యంతో మరణించిన నూనె చెన్నమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ జ్యోతి యువ జన సంఘం సభ్యులు కల్వకుర్తి రియల్ ఎస్టేట్ అధ్యక్షులుబండారి శ్రీనివాసులు. మాజీ కౌన్సిలర్ సైదులు గౌడ్. పోలా ప్రవీణ్ కుమార్. ఆంజనేయులు గౌడ్ ఆనంద్ రాజేష్ వంశీ యాదవ్ అనిల్ గౌడ్ రమేష్ యాదవ్ రామకృష్ణ మహేష్ వెంకటేష్ హరికృష్ణ. యువ జ్యోతి యువజన సంఘం సభ్యులు భావండ్ల మధు కి ధన్యవాదాలు తెలిపారు.

#### రెండవ విడత పోలింగ్ సరళిని పరిశీలించిన

## ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామ రావు

**ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాలలో పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ**

**ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 14 తరంగాలు :**
రెండవవిడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆదివారం సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు మాట్లాడుతూ జిల్లాలో రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ప్రజలు స్వచ్ఛందంగా, పెద్ద ఎత్తున వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని



తెలిపారు. పోలింగ్ అనంతరం వెను వెంటనే కౌంటింగ్ ప్రక్రియ చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ పర్యటనలో తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

#### శబరిమల ప్రయాణమైన

## మాలధారణ స్వాములు



కేసముద్రం,మహబూబాబాద్,
ప్రతినిధి,డిసెంబర్. 14,తరంగాలు:
ఆదివారం కేసముద్రం మండలంలో అష్టాదశ కుటీరము ఉమ్మడి ధన్నసరి గ్రామ పంచాయతీ కి చెందిన గురు స్వాములు వాంకుడోతు రవి వాంకుడోతు బిచ్చ గూగులోతు వీరన్న,ఆధ్వర్యంలో 41వ రోజులు అయ్యప్ప మాలధారణ చేసి (దీక్ష) శబరిమల అయ్యప్ప స్వామి 18 మెట్లు ఎక్కి ఇరుముడి అప్పగించి స్వామి వారి నీ దర్శనం కోసం ఉమ్మడి ధన్నసరి గ్రామ పంచాయతీ నుండి సుమారు 38 మంది మాలధారణ స్వాములు ప్రయాణం చేయడం జరిగిందీ శబరిమల యాత్రకు బయలుదేరిన స్వాములు గుగులోతు రాము రమేశ్ గోపాల శ్రీనివాస్ రెడ్డి ధారావతు శోభన్ వీరన్న (రాయుడు) రాజశేఖర్ పవన్ కల్యాణ్ పరమేశ్ నిరంజన్ శంకర్ ధారావతు శంకర్ కన్నె రాజేశ్ గణేశ్ నరేశ్ హరి నాయక్ లకవాతు రాజు వేం సందీప్ రెడ్డి గుగులోతు విరోజీ రఘు దేవా శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# నూతన సర్పంచ్‌ను కలిసిన ఆర్యవైశ్యులు



**జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 14,(తరంగాలు ):**
మేజర్ గ్రామపంచాయతీనూతన సర్పంచ్ గా గెలుపొంది నకుల్లా మోహన్ రావును ఆర్యవైశ్యులుమర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందించారు. ఆదివారం ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యులు నూతన సర్పంచ్ ను కలవడం జరిగింది. జఫర్గడ్ గ్రామానికీ రెండవసారి సర్పంచ్ అయిన మొహన్ రావు ఆధ్వర్యంలో గ్రామం మరింతగా అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేసారు. గ్రామం అభివృద్ధిలో తమవంతు సహకారం ఉంటుందని ఆర్యవైశ్యులు పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు చిట్టి మల్లి కృష్ణమూర్తి. బోనగిరి శ్రవణ్ కుమార్ ఇమ్మడిఅశోక్ పాలకుర్తి రాజయ్య బెలిదేహరి శంకర్ బోనగిరి నాగరాజ్ దొడ్డ రాజ్ కుమార్ బెలితే పూర్ణ చందర్ అంచూరిశ్రీనివాస్ పటూరి శ్రీధర్ వేణుగోపాల్ వెంకన్న మెడికల్ కృష్ణ మూర్తి పాలకుర్తి అమర్నాథ్ బజ్జూరి సంతోష్ బజ్జూరి ధర్మయ్య అంచూరి ప్రశాంత్. తదితరులు పాల్గొన్నారు

## మర్రి నర్సింహా రావు దశదిన కార్యక్రమం

**వేం రాం చంద్రారెడ్డి - చిలువేరు సమ్మి గౌడ్**



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 14, తరంగాలు:కేసముద్రం మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన కేసముద్రం మండల మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు సోదరులు (చిన్న తమ్ముడు) సీనియర్ సివిల్ కాంట్రాక్టర్ మర్రి నర్సింహా రావు అనారోగ్యం తో పరమపదించగా ఈ రోజు ఖర్మల లో భాగంగా తలపెట్టిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్రపటానికి నివాళి అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి నర్సింహా రావు కటుంబానికి కి మనోధైర్యాన్ని కల్పించారు వేం రాం చంద్రారెడ్డి, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బండి సంపత్ కుమార్, భూమటి పురుషోత్తం, మల్లన్న పాల్గొన్నారు.

# సిపిఐ కంచుకోటలో ఎగిరిన కాంగ్రెస్ జెండా

### ఫలించిన భూక్యా సురేష్ నాయక్ మంత్రం



ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 14 తరంగాలు : ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జయకేతానం ఎగరవేసింది. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అదేశాలతో ఖమ్మం క్యాంప్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి కస్నా తండా ఎన్నికల ప్రచార ఇంచార్జి గా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ని నియమించారు. సురేష్ నాయక్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా, వార్డ్ మెంబెర్ అభ్యర్థులు విజయం కోసం

గడప గడపకి వెళ్లి అహర్నిశలు శ్రమించి పార్టీ ని విజయ తీరానికి తీసుకు వెళ్లి సిపిఐ పార్టీ కంచు కోటాలో కాంగ్రెస్ జెండా ని ఎగరవేశారు. ఈ పోరు లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా 286 ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందారు. సిపిఎం, జనసేన, కాంగ్రెస్ పార్టీల వార్డ్ మెంబర్స్ వరసగా సిపిఎం 1,2, కాంగ్రెస్ 4,5,జనసేన 8వ వార్డులు గెలుచుకోగా, సిపిఐ బిఆర్ఎస్ పొత్తులో సిపిఐ అభ్యర్థి 7 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కి చెందిన వార్డ్ మెంబెర్స్ 3,6 వార్డులు గెలుచుకున్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా అన్నం స్వప్న బ్రమ్మరెడ్డి



**జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 14,(తరంగాలు):**
మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జఫర్గడ్ మండలం లోని జి తమ్మడపల్లి గ్రామ సర్పంచ్ అన్నం.స్వప్న బ్రమ్మరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గా గెలుపొందిన సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్ ఎల్ ఏ కడియం శ్రీహరి వారికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన అన్నం స్వప్న బ్రమ్మరెడ్డి తో పాటు మారపెల్లి ప్రభాకర్, గుజ్జరీ రాజు, కృష్ణ మూర్తి, అన్నెపు అశోక్,తదితరులు ఉన్నారు.

## తండ్రి అంతిమయాత్రలో ముగ్గురు కుమార్తెలు



**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 14, తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం అనారోగ్యంతో మృతిచెందిన తండ్రికి కుమార్తె అంత్యక్రియలు నిర్వహించిన ఘటన ఆదివారం అమీనాపురంలో జరిగింది. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామానికి చెందిన వంతడుపుల సమ్మయ్య (65) అనారోగ్యంతో మృతిచెందారు. ఆయనకు భార్య రాధా, ముగ్గురు కుమార్తెలు ఉపేంద్ర, గీతా, సరిత లు ఉన్నారు. ఆ ముగ్గురి కుమార్తెలకు పెళ్లిలు అయ్యాయి. కుమారుడు లేకపోవడంతో పెద్ద కుమార్తె ఉపేంద్ర తండ్రికి అంత్యక్రియలు నిర్వహించింది.

# అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం నగరాభివృద్ధికి చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల**
**రూ. 90 కోట్లతో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్, రెండు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం**
**పదేళ్లపాటు నిర్వాహణకు సైతం నిధులు మంజూరు**
**మార్చి నాటికి ట్రంక్ లైన్ల నిర్మాణం పూర్తికి మంత్రి తుమ్మల ఆదేశం**

**ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 14 తరంగాలు :**
అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఖమ్మం మమతా రోడ్డులోని 10, 11, 14, 19, 20, 21, 41 సహా పలు వార్డులను సందర్శించారు. 10వ డివిజన్ లో అమృత్ పథకం క్రింద రూ. 249 కోట్లతో భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనుల పురోగతిని మంత్రి పరిశీలించి, ప్రణాళిక రూపకల్పన అమలు విధానాలపై క్షేత్ర స్థాయిలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతరాజతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా వివిధ శాఖల అధికారులకు నిర్దేశిత లక్ష్యాలను నిర్ణయించినట్లు అన్నారు. వర్షపు నీరు నివాసాలను ముంచెత్తకుండా ఉండేలా స్ట్రార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, మురుగు నీరు ప్రవాహాలను వేరువేరుగా పైప్లైన్ ల ద్వారా ఎస్టిపిలకు చేర్చడం లక్ష్యం అన్నారు. వర్షపు నీటి వరద కాలువ రూపంలో మున్నేరుకు చేరేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వర్షపు నీటి వరద, మురుగునీరు ఒకే కాల్వ ద్వారా చెరువులు, మున్నేరుకు చేరడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. దీనిని అరికట్టడం కోసం భారీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి



ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ, అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. ఆక్రమణలను తొలగించి వీలైనంత త్వరగా పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షా కాలం నాటికి కాల్వ పనులను సైతం పూర్తి చేసి ముంపు లేకుండా చూడాలని అన్నారు. ఈ పథకంలో భాగంగా 8.5 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్లైన్ (ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు), మురుగు నీటి డ్రైన్ లు అంతర్గత పైప్లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రానికి తరలించనున్నారు. అయితే ధంసలాపురం వద్ద చేపట్టనున్న 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రానికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పుట్టకోట లో 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగు నీటి శుద్ధి కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వి. రంజిత్, ఇరిగేషన్ ఈఈ అనసీయ, మునిసిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి ఈఈ టి. ధరణికుమార్, పబ్లిక్ హెల్త్ డిఈ కె. నవీన్ కుమార్, ఏఈలు నవ్య జ్యోతి, దివ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నా

# దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది

**విద్యే విద్యార్థుల జీవితాన్ని మలిచే ఆయుధం**

**క్రమశిక్షణ,కఠిన శ్రమ, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చు**

**విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకం**

**వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 14,తరంగాలు : దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ, పెద్దపెండ్యాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో నిర్వహించిన ఆరోహన్-2025 వార్షికోత్సవ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎంపీ డా.కడియం కావ్య జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ



సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ విద్యే విద్యార్థుల జీవితాన్ని మలిచే ప్రధాన ఆయుధమని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ ఆసక్తులు, నైపుణ్యాలను గుర్తించి స్పష్టమైన లక్ష్యాలు పెట్టుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, కఠిన శ్రమ, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని అన్నారు.అలాగే ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి భయపడకుండా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. వైఫల్యాలను భయపడకుండా అవే విజయానికి మెట్లుగా మలచుకోని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తమ కెరీర్ ఎంపికలో ఇతరుల ఒత్తిడికి లోనుకాకుండా తమ ఇష్టాలను, సామర్థ్యాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. లక్ష్యం స్పష్టంగా ఉంటే భవిష్యత్తులో తప్పక విజయం సాధిస్తారని స్పష్టం చేశారు. విద్యార్థులకు సరైన దిశానిర్దేశం చేయడంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలల్లో నిరంతరం నిర్వహించాలని ఎంపీ సూచించారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకమని తెలిపారు. ఇంటర్ పరీక్షల్లో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు ఎంపీ సర్టిఫికెట్ లు, మెమెంటో లను అందజేసారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య విద్యార్థులతో మమేకమై వారిని ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాదర్ సుబుద్ధి, డీపీస్ డైరెక్టర్ రాజి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, వైస్ చైర్మన్ రవి కిరణ్ రెడ్డి, ప్రిన్సిపల్ ఇన్నా రెడ్డి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# క్రిస్మస్ పండుగ ప్రేమ,శాంతి, సోదరభావానికి ప్రతీక

## సెంటెనరీ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 14,తరంగాలు : క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక అని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు .ఆదివారం హన్మకొండ సెంటెనరీ బాప్టిస్ట్ చర్చిలో మహిళలతో కలిసి నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, కుటుంబం నుంచి సమాజం వరకు






విలువలను నిలబెట్టేది మహిళలేనని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ, విద్య, ఉపాధి, నాయకత్వంలో మరింత బలంగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే క్రిస్మస్ సందేశమైన సేవ, త్యాగం, మానవత్వాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో మహిళల రక్షణ, సౌకర్యాలు, సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా రెండు ప్రైవేటు బిల్లులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఉద్యోగ రంగంలో నెలసరి సమయంలో మహిళలకు సెలవుతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఒక బిల్లును ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. అలాగే ఒంటరి మహిళలు, వితంతువులకు కేంద్ర ప్రభుత్వం ఆధార వేతనాలు, గృహ భద్రత కల్పించాలని కోరినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అరుణ కుమారి, ఎమ్మెల్యే సతీమణి నీలిమ రెడ్డి,సునిత ఆనంద్, సీబీసీ ప్రెసిడెంట్ విజయ్ స్వరూప్, పాస్టర్ నిరంజన్ బాబు, సెక్రెటరీ శాంత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# చిన్న మాదారం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**మాజీ ఎంపిటిసి మల్లికంటి రాజు**



నల్గొండ, అర్సీడిసెంబర్ 14,తరంగాలు: చిన్న మాదారం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తామని మాజీ ఎంపీటీసీ మల్లికంటి రాజు అన్నారు.ఆదివారం ఆయన గ్రామంలో నీ ఆయన నివాసంలో మాట్లాడారు.ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలో తమ సతీమణి మల్లికంటి సుజాత గెలుపొందారని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు 44 మంజూరు అయ్యాయని, ఇంకా 30 నుండి 40 ఇండ్లు వరకు రెండో విడతలో మంజూరు చేసే అవకాశం ఉందని అన్నారు.2019లో తాను చిన్నమాదారం ఎంపీటీసీగా గెలుపొందాలని అన్నారు. 2006 సంవత్సరంలో మా అమ్మగారు భారతమ్మ చిన మాదారం గ్రామపంచాయతీ ఎంపీటీసీగా గెలుపొంది కనగల్ ఎంపీపీగా పని చేశారని అన్నారు.

# పంతిని గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

**ఈ గెలుపు గ్రామ ప్రజలందరి గెలుపు**

**మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా**

**పంతిని బీజేపీ సర్పంచ్ అర్షనపెల్లి కన్నయ్య**



ఐనవోలు, డిసెంబర్ 14,తరంగాలు: పంతిని గ్రామ సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలందరికీ గ్రామ సర్పంచ్ అర్షనపెల్లి కన్నయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ గెలుపు గ్రామ ప్రజల గెలుపుని అన్నారు. నాపై నమ్మకంతో నన్ను ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అందజేత**

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 14,తరంగాలు : లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.లోడి సాంఘిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నెస్లీ కంపెనీ వారి సహకారం మరియు బోస్ నెట్ వర్క్ వారి ఆర్థిక సహాయం తో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్






ఫాదర్ ఇన్నారెడ్డి సౌజన్యంతో 300మంది వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ గత నెలలో సంభవించిన వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. 300 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 1500 రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకులు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని లోడీ సాంఘిక సేవా సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరబాబు,బాలశౌరి, కిరణ్ రెడ్డి పర్యవేక్షించడం జరిగింది. ఫీల్డ్ వర్కర్ గా అనిత,శిరీష ఉన్నారు.

# చిల్లాపురం సర్పంచ్‌గా మచ్చ మధు



మిర్యాలగూడ, డిసెంబర్ 14,తరంగాలు : మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మచ్చ మధు విజయకేతనం ఎగిరేసారు. తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి పై 183 ఓట్ల తేడాతో విజయం సాధించాడు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులలో నూతన ఉత్సవం నెలకొంది పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 14,తరంగాలు: రెండో విడత ఎన్నికలు జరుగుతున్న వేలేరు మండల కేంద్రంలోని జడ్పీ, ప్రాథమిక పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం పరిశీలించారు. జడ్పీ పాఠశాల ప్రాంగణంలో బిఎల్ఓ కౌంటర్ వద్ద ఉన్న ఓటర్లతో మాట్లాడారు. ఓటరు స్లిప్పుల పంపిణీ గురించి బిఎల్ఓ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జడ్పీ, ప్రాథమిక పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ సరళిని గురించి రిటర్నింగ్, పోలింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది ఓటర్లు ఓట్లు వేశారని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలోనికి క్యూ లైన్ లేకుండా చూసుకోవాలని, పోలింగ్ కేంద్రం బయటనే క్యూలైన్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఓటర్లు ఎక్కువగా ఉన్నందున కౌంటింగ్ కు ఐదు టేబుల్స్ వేసుకొని ఓట్ల లెక్కింపును చేపట్టాలని రిటర్నింగ్ అధికారికి సూచించారు. పోలింగ్ మెటీరియల్ ను



జాగ్రత్తపర్చుకోవాలని అధికారులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ కోమి, మండల ప్రత్యేకాధికారి రవీందర్ సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.

# ఉప్పల మల్లయ్య కుటుంబానికి బీఆర్ఎస్ అండగా నిలుస్తుంది: కేటీఆర్

### రూ.5 లక్షల ఆర్థిక సాయం.. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం హామీ
### ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు %-% హెచ్చరించిన కేటీఆర్
### 50 శాతం స్థానాల్లో గెలిచిన గులాబీ శ్రేణులకు అభినందనలు

**సూర్యాపేట, డిసెంబర్ 14 (తరంగాలు ప్రతినిధి):**
కాంగ్రెస్ శ్రేణుల దాడిలో మృతి చెందిన తుంగతుర్తి నియోజకవర్గం లింగంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పల మల్లయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మల్లయ్య కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, కేవలం పంచాయతీ ఎన్నికలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతగా భయపడుతోందని ఎద్దేవా చేశారు. రెండేళ్ల పాలనలో అద్భుతాలు చేశామని, రుణమాఫీ, ఇళ్లు, రేషన్ కార్డులు ఇచ్చామని కాంగ్రెస్ చెబుతున్న మాటలు నిజమైతే, ఎన్నికలంటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఇచ్చిన 420 హామీలు అమలు చేసి ఉంటే ప్రజలే బ్రహ్మరథం పట్టేవారని వ్యాఖ్యానించారు. వైఫల్యాల భయంతోనే కాంగ్రెస్ నేతలు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్లు తాము అధికారంలో ఉన్నా ఎప్పుడూ ఇలాంటి రాజకీయాలకు పాల్పడలేదని గుర్తు చేశారు. రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవని, కాంగ్రెస్ నేతలు ఇప్పటికైనా దిక్కుమాలిన రాజకీయాలు మానుకుని ప్రజలకు మంచి చేయడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు కొనసాగితే తాము కూడా తిరగబడక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. అదే జరిగితే రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణలో ఇలాంటి హింసాత్మక రాజకీయ సంస్కృతి గతంలో లేదని, ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. మల్లయ్య మృతి చెందిన వెంటనే రావాలనుకున్నా, ఉద్రిక్తతలు పెరగకూడదనే ఉద్దేశంతోనే ఆలస్యం చేశానని కేటీఆర్ తెలిపారు. మల్లయ్య కుటుంబానికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కవ్వింపు చర్యలను ఎదుర్కొని సుమారు 50 శాతం సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలను గెలుచుకున్న బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ శిరస్సు వంచి అభినందనలు తెలిపారు. ప్రజలంతా కేసీఆర్ పాలన కోసం, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడం కోసం ఎదురుచూస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.



# ఒక కప్పు టీ వెనుక దాగిన చేదు వాస్తవం

- ఎగుమతుల్లో వేల కోట్ల లాభాలు%% రైతుల చేతుల్లో మాత్రం ఖాళీ జేబులు
- పెరుగుతున్న ఖర్చులు, పడిపోతున్న ధరలు
- అంతర్జాతీయ టీ డే వేళ వ్యవస్థను ప్రశ్నిస్తున్న రైతుల గళం



**దెస్క్, డిసెంబర్ 14 (తరంగాలు ప్రతినిధి):**
ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది రోజును ప్రారంభించే ఒక సాధారణ అలవాటు %-% ఒక కప్పు టీ. కానీ ఆ టీ వెనుక దాగి ఉన్న రైతుల జీవితం మాత్రం అంత సులభం కాదు. టీ పరిశ్రమ ఎగుమతులు, బ్రాండెడ్ మార్కెట్లు, లాభాల లెక్కలతో వెలుగులోకి వస్తుంటే, అదే సమయంలో టీ తోటల రైతులు, కార్మికులు మాత్రం ఆర్థిక ఒత్తిళ్లతో నలుగుతున్నారు. అంతర్జాతీయ టీ డే వేళ ఈ విరుద్ధ వాస్తవం మరోసారి బహిర్గతమవుతోంది. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద టీ ఉత్పత్తిదారులలో ఒకటి. అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో లక్షలాది కుటుంబాలు టీ సాగుపై ఆధారపడి జీవిస్తున్నాయి. దేశానికి విలువైన విదేశీ మారకద్రవ్యాన్ని తెచ్చిపెడుతున్న ఈ రంగం, గ్రామీణ ఉపాధికి కీలక ఆధారంగా నిలుస్తోంది. అయినప్పటికీ, టీ రైతుల ఆదాయం మాత్రం స్థిరంగా లేకపోవడం, కనీస భద్రత కూడా లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఉత్పత్తి ఖర్చులు ఏటేటా పెరుగుతున్నాయి. ఎరువులు, కార్మిక వేతనాలు, రవాణా ఖర్చులు, విద్యుత్ ఛార్జీలు %-% అన్నీ భారంగా మారాయి. కానీ మార్కెట్‌లో రైతులకు దక్కే ధర మాత్రం ఆ స్థాయిలో పెరగడం లేదు. అంతర్జాతీయ ధరల ఒడిదుడుకులు, మధ్యవర్తుల ఆధిపత్యం రైతులను మరింత బలహీనులుగా మారుస్తున్నాయి. ఫలితంగా లాభాలు పైకి చేరుతుంటే, నష్టాలు రైతుల భుజాలపై పడుతున్నాయన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. టీ తోటల కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. తక్కువ వేతనాలు, దీర్ఘ పని గంటలు, సరైన ఆరోగ్య సదుపాయాల లేమి ఇప్పటికీ అనేక తోటల్లో వాస్తవం. తరం తర్వాత తరం అదే తోటల్లో పనిచేస్తున్నా, వారి జీవన ప్రమాణాల్లో పెద్ద మార్పు కనిపించడం లేదు. ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాకుండా, సామాజిక న్యాయానికి సంబంధించిన ప్రశ్నగా మారుతోంది. ఇటీవలి కాలంలో వాతావరణ మార్పులు కూడా టీ సాగుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అనియమిత వర్షాలు, ఎండ తీవ్రత, తెగుళ్ల సమస్యలు దిగుబడులను తగ్గిస్తున్నాయి. దీని ప్రభావం నేరుగా రైతుల ఆదాయంపై పడుతోంది. వాతావరణ సంక్షోభం నేపథ్యంలో స్థిరమైన సాగు విధానాలు అవసరమని నిపుణులు చెబుతున్నప్పటికీ, రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం, ఆర్థిక మద్దతు పూర్తిస్థాయిలో అందడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకవైపు నగరాల్లో ఖరీదైన టీ కేఫ్‌లు, ప్రీమియం బ్రాండ్లు పెరుగుతున్నాయి. మరోవైపు ఆ టీ ఆకులను పెంచిన రైతు మాత్రం అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నాడు. ఈ అసమానతే టీ పరిశ్రమలో అసలు సంక్షోభంగా మారిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వినియోగదారుడు చెల్లిస్తున్న ధర, రైతుకు చేరుతున్న ఆదాయం మధ్య ఉన్న విపరీతమైన అంతరాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.



అంతర్జాతీయ టీ డే వేళ రైతులు ఒకటే ప్రశ్న వేస్తున్నారు %-% “టీ దేశానికి ఆదాయం తెస్తోంది అంటే, మాకు ఎందుకు భద్రత లేదు?” న్యాయమైన ధరలు, కార్మిక సంక్షేమం, స్థిరమైన విధానాలు లేకుండా టీ పరిశ్రమ భవిష్యత్తు ప్రశ్నార్థకమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒక కప్పు టీ వెనుక దాగిన రైతుల కన్నీళ్లు తుడిచే దిశగా విధానాలు మారాల్సిన అవసరం ఉంది



## అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌కు రెండు కళ్లలాంటివి



**హనుమకొండ టౌన్,డిసెంబర్ 14 తరంగాలు:**
అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి రెండు కన్నులాంటిలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే న్యాయని రాజేందర్రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ 57వ డివిజన్ వాజ్ పాయ్ కాలనీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన సంక్షేమ పథకాల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ కు దీటుగా వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత పాలకులు నిర్లక్ష్యంతో వరంగల్ నగరం 20 ఏళ్లు వెనుకబడిందని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన సంక్షేమం పథకాల అమలులో పార్టీలకతీతంగా చిత్తశుద్ధితో అమలు చేస్తున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలకు ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెపుతున్నారని ఆరోపించారు. అంబేద్కర్ జంక్షన్ నుండి వడ్డేపల్లి చర్చి వరకు మాస్టర్ ప్లాన్ కి అనుగుణంగా సెంటర్ లైటింగ్ తో రోడ్డు వెడల్పుల పనులకు కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. సుబేదారి పోలీస్ స్టేషన్ నుంచి సమ్మయ్య నగర్ వరకు రోడ్డు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి వర్షాకాలంలో ఇబ్బందులు తలకితకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారుగోకుల్ నగర్ జంక్షన్ వద్ద గల సివిల్ సప్లై పోదాంలను పరిశీలించారు రానున్న రోజుల్లో గోదాముల నగర శివారులో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. 57వ డివిజన్ కు కార్పొరేటర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బంక సరళను మొట్టమొదటిసారిగా ప్రకటించారు. మొదట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి రెండ్ల శ్రీనివాస్, బిజెపి పార్టీ నుండి బొంగ కనకలక్ష్మి ల ఆధ్వర్యంలో వందమంది యువత, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బంక సంపత్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ఏనుకొంటి నాగరాజు, డివిజన్ అధ్యక్షులు బంక సతీష్, సీనియర్ నాయకులు బర్ల అనిల్ కుమార్, చిలువేరు పాల్సన్, చంద్రశేఖర్, చంద్రమౌళి, శంకర్, మురళి, చేరాలు, సందీప్, శ్రీనివాస్, లలిత, మౌనిక, పద్మ, విజయ, బిక్షపతి, డివిజన్ కాలనీ పెద్దలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కుమారస్వామి భౌతిక దేహానికి పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా నివాళి



**వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 14,తరంగాలు :**
మృతుని భౌతిక దేహానికిపి.ఏ.సి.ఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దొమ్మటి కుమారస్వామి శనివారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ఆదివారం కుమారస్వామి భౌతిక దేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 4వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మగోని సుధాకర్, తాళ్లపెల్లి యాదగిరి,సొల్తీ రాంబాబు, బచ్చలి దేవేందర్,బిసుపాక స్వామి, దొమ్మటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ-కేవైసీ తప్పనిసరి.. డిసెంబర్ 31లోపు పూర్తి చేయకపోతే రేషన్ కోటా నిలిపివేత

### రేషన్ కార్డుదారులకు పౌరసరఫరాల శాఖ హెచ్చరిక
### ఈ-కేవైసీ పూర్తి కాని యూనిట్లకు రేషన్ నిలిపివేత
### గడువు పొడిగించాలని వినియోగదారుల విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబర్ 14 (తరంగాలు ప్రతినిధి):**
రేషన్ కార్డుదారులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. రేషన్ కార్డుల్లో నమోదైన ప్రతి సభ్యుడు ఈ-కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ పూర్తి కాని యూనిట్లకు రేషన్ కోటాను నిలిపివేస్తామని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించినప్పటికీ, ఇంకా చాలామంది నిర్లక్ష్యం వహిస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్న సభ్యులందరూ సమీపంలోని రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ-పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు వేసి ఈ-కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ-కేవైసీ పూర్తయిన వారికే రేషన్ సరఫరా చేస్తామని, లేదంటే రేషన్ నిలిపివేత తప్పదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో రేషన్ కార్డుదారుల్లో ఆందోళన నెలకొంది. రెండేళ్లుగా ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ఇంకా పూర్తి స్థాయిలో అప్‌డేట్ జరగలేదని పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 31లోపు మిగిలిన వారంతా తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ గడువు దాటితే రేషన్ కోటా రద్దు చేస్తామని హెచ్చరించడంతో రేషన్ డీలర్లు, వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే గడువును మరికొంత కాలం పొడిగించాలని పలువురు కార్డుదారులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, ఈ-పాస్ యంత్రాల్లో కొందరి బయోమెట్రిక్



వేలిముద్రలు నమోదు కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. సాంకేతిక లోపాల కారణంగా వేలిముద్రలు పడకపోతే తమ తప్పేం అవుతుందని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

మరోవైపు రాష్ట్రంలో ఇటీవల మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుదారులకు ఇంకా సంక్షేమ పథకాలు అందడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. పాత రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం, వంటగ్యాస్, గృహజ్యోతి, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలవుతున్నప్పటికీ, కొత్త కార్డుదారులకు ఇవి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డుదారులకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## 18 నుంచి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

హనుమకొండ,డిసెంబర్ 14. తరంగాలు
జిల్లాస్థాయిలో నిర్వహించే రాజ్యస్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శని (డి .ఎల్ .బి .వి .పి.) మరియు 2024 25 సంవత్సరానికి గాను మంజూరైన ఇన్స్పైర్ మనక్ అవార్డుల యొక్క ప్రాజెక్టు ప్రదర్శనల పోటీ(డి.ఎల్. ఈ.పి.సి) లను సంయుక్తంగా ఈనెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధి కారి ఎల్.వి.గిరి రాజ్ గౌడ్ తెలిపారుఇన్స్పైర్ కు సంబంధించి మంజూరైన ప్రతి విద్యార్థిని ప్రదర్శన పోటీకి తప్పనిసరిగా హాజరుపరచుటకై సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూర్తి బాధ్యత వహించా లనీ, బాల వైజ్ఞానిక ప్రదర్శనికి హాజరయ్యే విద్యార్థులు ముందుగానే ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు కూడా రిజిస్ట్రేషన్ కేంద్రంలో రిపోర్టు చేయాలన్నారుప్రతి పాఠశాల నుండి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనడం కోసం ప్రకటించిన ఏడు ఉప ఇతి వృత్తాలలో ఏవేని రెండు ఇతివృత్తాలకు భాగం నుండి ఇద్దరు విద్యార్థుల చొప్పునప్రదర్శనలకు విద్యార్థులను తీసుకొని రావాలఒక ప్రదర్శనకు ఒక విద్యార్థికి మాత్రమే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు ఏర్పాటు చేసి సమన్వయం చేయుటకు గాను తేదీ 15న హనుమకొండలోని సెయింట్ పీటర్ ఎడ్యు స్కూల్ లో ఉదయం 10.00 గంటలకు నిర్వహించే సన్నాహక సమావేశానికి ఆయా కమిటీల కన్వీనర్లు, కొకన్వీనర్లు, మరియు సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు

# పోలింగ్‌కు ముందే ఆవిరైన ఆశలు..

-ప్రచార ఒత్తిడితో సర్పంచ్ అభ్యర్థి మృతి-పంచాయతీ ఎన్నికల వేళ ఖమ్మం జిల్లాలో విషాదం
ప్రచారం జోరుతో అస్వస్థతకు గురైన అభ్యర్థి-గ్రామంలో అలుముకున్న శోక ఛాయలు






**ఖమ్మం, డిసెంబర్ 14 (తరంగాలు ప్రతినిధి):**
పంచాయతీ ఎన్నికల వేళ తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. గెలుపు కోసం హెూరాహెూరీగా ప్రచారం చేస్తూ తీవ్ర ఒత్తిడికి గురైన ఓ సర్పంచ్ అభ్యర్థి ప్రాణాలు కోల్పోయాడు. ఈ హృదయవిదారక ఘటన ఖమ్మం జిల్లాలో వెలుగు చూసింది. పోలింగ్‌కు ముందే అభ్యర్థి మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామానికి చెందిన నాగరాజు రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల కమిషన్ ఆయనకు ఉంగరం గుర్తును కేటాయించింది. ఆదివారం అనాసాగరం గ్రామంలో పోలింగ్ జరగనుండటంతో, గత కొన్ని రోజులుగా నాగరాజు గ్రామమంతా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇప్పటికే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నాగరాజు, పోలింగ్ సమీపించడంతో ప్రచార వేగాన్ని మరింత పెంచారు. అయితే నిరంతర ప్రచారం, ఎన్నికల ఒత్తిడి కారణంగా పోలింగ్‌కు ఒక రోజు ముందే ఆయన అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు వెంటనే నాగరాజును ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందించినప్పటికీ, దురదృష్టవశాత్తూ ఆదివారం ఉదయం నాగరాజు మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామాభివృద్ధి చేయాలన్న ఆశతో ఎన్నికల బరిలో నిలిచిన నాగరాజు, పోలింగ్ రోజే మృతి చెందడం గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటనతో అనాసాగరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొంటూ ప్రాణాలు కోల్పోయిన ఈ ఘటన పంచాయతీ ఎన్నికల ఒత్తిడిపై మరోసారి చర్చకు దారితీస్తోంది.

# పంతిని గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన అర్షనపెల్లి కన్నయ్య

**అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాది తిరుపతి రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ**





**,ఐనవోలు, డిసెంబర్ 14,తరంగాలు:**
బిజెపి బలపరిచిన అభ్యర్థి అర్షనపెల్లి కన్నయ్య అత్యధిక మెజార్టీతో పంతిని గ్రామ సర్పంచిగా విజయం సాధించారు. ఈ సందర్భంగా పంతిని గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ సర్పంచ్ కన్నయ్య మరియు వార్డ్ మెంబర్లకి మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాది తిరుపతి రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతస్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ ఢంకా మోగించింది.రెండో విడతలో వరంగల్ జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన ఐనవోలు మండలంలో పంతిని గ్రామ బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అర్షనపల్లె శ్రీ రం భూపాల్ (కన్నయ్య), హాసన్ పర్తి మండలంలో పెంబర్తి గ్రామ బీజేపీ అభ్యర్థి తాళ్లపెల్లి కుమారస్వామికి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు.

## అప్పన్న స్వామివారి దర్శించుకున్న సుధానారాయణ మూర్తి



**సింహాచలం డిసెంబర్ 14,తరంగాలు:**
భారతీయ ప్రఖ్యాత విద్యావేత్త, రచయిత్రి, దాతృత్వవేత్త, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు సుధా నారాయణ మూర్తి శనివారం సింహాచలంలోని శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆధ్వర్యంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి కంచి మూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, వేద పండితులు నాదస్వర మంగళధ్వనులు, వేదమంత్రోచ్చారణల మధ్య సుధా నారాయణ మూర్తి కి ఘన స్వాగతం పలికారు. సుధా నారాయణ మూర్తి ముందుగా ఆలయంలోని విశిష్టమైన కప్పస్తంభమును ఆలింగనం చేసుకున్నారు. ఈ కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుంటే కోరిన కోరికలు తీరుతాయనే భక్తుల ప్రగాఢ విశ్వాసం ఉంది. అనంతరం స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## ఐనవోలు మండలంలో గెలుపొందిన సర్పచ్ లు వీరే

ఐనవోలు, డిసెంబర్ 14,తరంగాలు:

1) గరిమిళ్ళపల్లి...రోజా గబ్బట
2) ఐనవోలు... గడ్డం రఘువంశీ
3) కక్కిరాలపల్లి... బర్ల వాణి
4) కొండపర్తి.... కంజర్ల అనిల్ రావు
5) లింగమోరిగూడెం... దామర యాకయ్య
6) ముల్కలగూడెం... దామెర రాధిక
7) నందనం... జెట్టబోయిన రాజు
8) నరసింహుల గూడెం... పోలేపల్లి శివశంకర్ రెడ్డి
9) ఒంటిమామిడిపల్లి..... ఆడెపు స్రవంతి
10) పంతిని... అర్షనపల్లి శ్రీరాం భూపాల్
11) పున్నెల్.... షేక్ ఉస్మాన్ అలీ
12) రాంనగర్... ఆకులపల్లి స్వాతి
13) రెడ్డిపాలెం... తనుగుండ్ల స్లీవమ్మ
14) పెరమానుల గూడెం... దుపెల్లి రాకేష్
15) ఉడుత గూడెం... జన్నపురెడ్డి రాధిక
16) వనమాల కనిపర్తి... రిపిక ఎల్ల స్వామి
17) వెంకటాపూర్... గుడ్డేటి ఏలియా

# ఏయూలో నేటి నుంచి అఖిల భారత డ్వాక్రా బజార్

**600 మంది ఎస్.హెచ్.జి. సభ్యుల ఆధ్వర్యంలో 250 స్టాళ్లు ఏర్పాటు**
**విజయవంతం అయ్యేలా భారీ ఏర్పాట్లు చేసిన అధికారులు**



విశాఖపట్నం డెక్కన్ న్యూస్ : మహిళల స్వయం సాధికారతను సాధించేలా, ఆర్థిక బలోపేతాన్ని పెంచేలా, స్వయం ఉపాధిని ప్రోత్సహించే విధంగా 12 రోజుల పాటు నిర్వహించతలపెట్టిన సరస్ ఎగ్జిబిషన్ సోమవారం నుంచి ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ ప్రదర్శన%-%2025 డిసెంబర్ 15 నుంచి 26వ తేదీ వరకు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతుందని, ఈ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేశామమని తెలిపారు. పండగల సమయం, ప్రజల రాకపోకలు అధికంగా ఉండటం, మెరుగైన రవాణా సదుపాయాలు, మార్కెటింగ్ అవకాశాలు విస్తృతంగా ఉండటం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నాన్ని వేదికగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించడం, వారి ఆదాయ వనరులను పెంపొందించడం, గ్రామీణ మహిళల జీవనోపాధిని బలోపేతం చేయడం ఈ ప్రదర్శన యొక్క ప్రధాన ఉద్దేశమని ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 600 మంది ఎస్.హెచ్.జి. సభ్యుల ఆధ్వర్యంలో 250 స్టాళ్లు ఏర్పాటు : ఈ ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది ఎస్.హెచ్.జి. మహిళలు పాల్గొంటున్నారని తెలిపారు. మొత్తం 250 స్టాళ్లలో హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, మసాలాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు తదితర నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని వివరించారు. దీని ద్వారా విశాఖవాసులకు దేశంలోని వివిధ రాష్ట్రాల నాణ్యమైన ఉత్పత్తులు తక్కువ ధరలకు ఒకేచోట లభించనున్నాయని పేర్కొన్నారు. అదనంగా ఫుడ్ స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల వినోద ఆటపరికరాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్.హెచ్.జి. మహిళలకు ఉచిత స్టాళ్లు, ఉచిత వసతి, భోజనం, రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే పోలీస్ భద్రత, సీసీ కెమెరాల నిఘా, అగ్నిమాపక సదుపాయాలు, వైద్య సేవలు, తాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, జనరేటర్ వంటి అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ మహిళల సాధికారతకు దోహదపడే ఈ ప్రాంతీయ సరస్ ప్రదర్శనను విశాఖపట్టణం, ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో సందర్శించి, ఉత్పత్తులను కొనుగోలు చేసి స్వయం సహాయక సంఘాల వారికి ప్రోత్సాహం అందించాలని, విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి ఏయూలో.జరుగుతున్న ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమం విజయవంతం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు తగిన సహాయ సహకారాలు అందిస్తున్నారు

## సింహాచలంలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం

**జస్టిస్ శుభేందు సమంత,**
**కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు**



**సింహాచలం డిసెంబర్ 14,తరంగాలు:**
ఉత్తరాంధ్ర పుణ్యక్షేత్రం సింహాచల గిరిపై కొలువైన శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని, శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శుభేందు సమంత తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించు కున్నారు.?సింహాచలం దేవస్థానం తరఫున న్యాయమూర్తికి ఆలయ అధికారులు, అర్చక స్వాములు మరియు వేద పండితులు ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘన స్వాగతం పలికారఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీమతి సింగం రాధ పర్యవేక్షణలో ?పర్యవేక్షణ అధికారి బి సత్య శ్రీనివాస్ప్రధాన అర్చకులు మరియవేద పండితులనాదస్వర వేద మంత్రాల నడుమ గౌరవ న్యాయమూర్తిని మరియు వారి కుటుంబ సభ్యులను ఆలయ ప్రవేశం వద్ద సాదరంగా ఆహ్వానించారు. జస్టిస్ శుభేందు సమంత ముందుగా ఆలయ చరిత్రలో విశిష్ట స్థానం ఉన్న కప్పస్తంభమును ఆలింగనం గావించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం, శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?దర్శనం ముగిసిన అనంతరం, ఆలయ వేద పండితులు న్యాయమూర్తి జస్టిస్ శుభేందు సమంత కి మరియు వారి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనము ఇచ్చి, ?అనంతరం, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీమతి సింగం రాధ మరియు పర్యవేక్షణ అధికారి బి. సత్య శ్రీనివాస్ న్యాయమూర్తికి స్వామివారి పోటో, ప్రసాదాలను భక్తిపూర్వకంగా అందజేశారు. న్యాయమూర్తి జస్టిస్ శుభేందు సమంత స్వామివారి దర్శనం తమకు ఆధ్యాత్మిక ఆనందాన్ని ఇచ్చిందని, ఆలయ అధికారులు కల్పించిన సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారని ఆలయ అధికారులు తెలిపారు.

## ఒక్క ఓటు తేడాతో విజయం



**వరంగల్, డిసెంబర్ 14,తరంగాలు:**
వరంగల్ జిల్లా ఆశాలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక అంశం ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. పదవి ఎస్సీ మహిళలకు కేటాయించారు. గ్రామంలో తొలుత ఒకే ఒక్క ఓటరు కొంగర మల్లమ్మ ఉన్నట్లు గుర్తించి, ఏకగ్రీవంగా ఎన్నికవుతుందని భావించారు. అయితే ఆ గ్రామానికి చెందిన యువకుడు ఎస్సీ కమ్యూనిటీకి చెందిన యువతిని వివాహం చేసుకోవడంతో ఆమెను చివరి క్షణంలో పోటీకి దింపారు. దీంతో ఏకగ్రీ వం అవుతుందనుకున్న మల్ల మ్మ ఎన్నిక ఆశపై నీళ్లు చల్లినట్లు అయింది. పోటీ అనివార్యమై ఎట్టకేలకు ఆదివారం నిర్వహించిన రెండో దశ సర్పంచ్ ఎన్నికల్లో ఎట్టకేలకు మల్లమ్మ ఒకే ఒక్క ఓటు తేడాతో తన ప్రత్యర్థిపై విజయం సాధించడంతో ఉత్కంఠకు తెరపడింది.


# అందరికీ కొత్త ఆధార్ కార్డులు..!

**ఆనందపురం డిసెంబర్ 14,తరంగాలు:**
భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఆధార్ కార్డును పూర్తిగా పునఃరూపకల్పన చేయడానికి సిద్ధమైంది. డిసెంబర్ నుండి కొత్త ఆధార్ కార్డు దేశవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ కొత్త ఆధార్ కార్డు ప్రైవసీ మరియు సెక్యూరిటీ ప్రధాన లక్ష్యంగా రూపొందించబడుతోంది. పాత ఆధార్ కు కొత్త ఆధార్, ప్రధాన తేడాలు, కొత్త ఆధార్ కార్డు ఎలా ఉంటుంది? కార్డు పై కేవలం: ఫోటో, క్యూ ఆర్ కోడ్‌మాత్రమే కనిపిస్తాయి. పాత ఆధార్‌లో ఉండే ఈ వివరాలు ఇక కనిపించవు. పేరు, ఆధార్ నంబర్, చిరునామా, పుట్టిన తేదీ, లింగం అంటే కార్డుపై ఎటువంటి వ్యక్తిగత సమాచారం ముద్రిత రూపంలో ఉండదు. క్యూ ఆర్ కోడ్‌లో ఏముంది? కొత్త ఆధార్‌లోని క్యూ ఆర్ కోడ్‌లో పేరు, ఆధార్ నంబర్, డి ఓ బి, చిరునామా, లింగం, బియోమెట్రిక్ వెరిఫికేషన్ డేటా (ఎన్‌క్రిప్టెడ్ రూపంలో ) అన్నీ ఎన్‌క్రిప్ట్ చేయబడతాయి. ఈ క్యూ ఆర్ కోడ్‌ను డీకోడ్ చేయగలిగేది. ప్రభుత్వ అథోరైజ్డ్ స్కానర్లు, యు డి ఏ ఐ అధికారిక యాప్‌లు, వెరిఫికేషన్ డివైసులు మాత్రమేహెూటళ్ళు, ఈవెంట్ మేనేజర్లు, ఆఫీసులు, ఎవరైనా ఫోటోకాపీ తీసుకోవడం ద్వారా డేటా చూడలేరు. ఎందుకు ఇంత పెద్ద మార్పు తీసు కొచ్చారు యు డి ఏ ఐ ప్రకారం కొత్త ఆధార్ రీడిజైన్ ఉద్దేశ్యం. గోప్యత రక్షణ ప్రస్తుతం హెూటళ్లు, ఈవెంట్ ఆర్గనైజర్లు, ప్రైవేట్ ఆఫీసులు, ఆధార్ ఫోటోకాపీలు తీసుకుని పేర్లు, చిరునామాలు, డి ఓ బి , ఆధార్ నంబర్లు నిల్వ చేస్తుంటారు. ఇది డేటా లీక్‌కు పెద్ద ప్రమాదం. కొత్త ఆధార్‌లో ఇది అసాధ్యం. ఆధార్ డేటా దుర్వినియోగాన్ని ఆపడవేలాది మోసాలు ఆధార్ ఫోటోకాపీల ద్వారానే జరుగుతున్నాయి. కొత్త కార్డు వల్ల ముద్రిత సమాచారం ఉండదు కాబట్టి : డేటా మిస్‌యూజ్, క్లోనింగ్, ఫ్రాడ్ యాక్టివిటీలు సమస్యలు భారీగా తగ్గుతాయి. డిజిటల్ ఇండియా ప్రమాణాలకు సరిపోయే అప్‌గ్రేడ్ యుఐడిఎఐ లక్ష్యం : మొత్తం ఐడెంటిటీ సిస్టమ్‌ను సెక్యూర్, క్లీన్, టాంపర్-ప్రూఫ్ చేయడంకొత్త క్యూఆర్ కోడ్ ఆధారమైన వ్యవస్థ ప్రపంచ స్థాయి సెక్యూరిటీ ప్రమాణాలకు సరిపోయేలా డిజైన్ చేయబడింది. భవిష్యత్తులో ఏమి మారుతుంది? ఆధార్ కార్డ్‌ను ఎవరికీ ఇవ్వడం సేఫ్ఎందుకంటే ముద్రిత వివరాలు లేవు. హెూటల్స్ / గేటెడ్ కమ్యూనిటీస్ / ఈవెంట్ ఎంట్రీలు/బ్యాంకుల వారు మీ కార్డు ఫోటోకాపీ తీసుకున్నా . మీ వ్యక్తిగత డేటా ఏదీ కనిపించదు. డిజిటల్ వెరిఫికేషన్ మాత్రమేఒక్క



# మూడో టీ20.. సౌతాఫ్రికాపై భారత్ ఘన విజయం

ధర్మశాల్ : దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టీ20లో ( టీమిండియా వర్సెస్ సౌత్ ఆఫ్రికా ) భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌటైంది. ఈ లక్ష్యాన్ని భారత్ (టీం ఇండియా) 15.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ మ్యాచ్‌లో విజయంతో ఐదు టీ20ల సిరీస్లో భారత్ 2–1తో ఆధిక్యంలో నిలిచింది. నాలుగో టీ20 డిసెంబర్ 17న లఖ్నవూలో జరగనుంది. ఆరంభంలో దూకుడు.. ఆ తర్వాత స్వల్ప లక్ష్య ఛేదనలో టీమ్ ఇండియాకు శుభారంభం దక్కింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ( 35బీ 18 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సు) తనదైన శైలిలో దూకుడుగా ఇన్నింగ్స్ను మొదలుపెట్టాడు. అతడికి జతగా శుభ్మన్ గిల్ (28బీ 28 బంతుల్లో 5 ఫోర్లు) కూడా ఆచితూచి ఆడాడు. దీంతో 5 ఓవర్లలోనే భారత్ వికెట్ నష్టపోకుండా 60 పరుగులు రాబట్టింది. సగం ఓవర్లలోనే




మ్యాచ్ను ముగిస్తుందేమోనని అభిమానులు భావించారు. కానీ, ఆ తర్వాత సౌతాఫ్రికా బౌలర్లు పుంజుకుని కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో స్కోరు బోర్డు వేగం తగ్గింది. అభిషేక్, గిల్, సూర్యకుమార్ యాదవ్ (12) ఔట్ కావడంతో.. తిలక్ వర్మ (25 బీ 34 బంతుల్లో 3 ఫోర్లు), శివమ్ దూబె (10, 4 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) మరో వికెట్ పడనీయకుండా మ్యాచ్ను ముగించారు. సఫారీ బౌలర్లలో లుంగి ఎంగిడి, మార్కో యాన్సెన్, కార్బిన్ బాష్ తలో వికెట్ తీశారు. రెండో మ్యాచ్లో విఫలమైన భారత బౌలింగ్ విభాగం ఈసారి మాత్రం చెలరేగింది. సౌతాఫ్రికా బ్యాటర్లలో మార్క్రమ్ (61) ఒక్కడే రాణించాడు. డొనావన్ ఫెరీరా (20), అన్రిచ్ నోకియా (12) పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. భారత బౌలర్లలో అర్ష్దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, కుర్దీప్ యాదవ్ రెండేసి వికెట్లు పడగొట్టగా.. శివమ్ దూబె, హార్దిక్ పాండ్య తలో వికెట్ తీసుకున్నారు

# సాల్ట్ లేక్ స్టేడియంను పరిశీలించిన విచారణ కమిటీ

కోల్‌కతా: కోల్‌కతా సాల్ట్ లేక్ స్టేడియంలోఅర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ కార్యక్రమం సందర్భంగా ప్రేక్షకులు విధ్వంసం సృష్టించిన ఒక రోజు తర్వాత, విచారణ జరిపేందుకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు ఆదివారం క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించడానికి ఆ వేదిక వద్దకు చేరుకున్నారని అధికారులు తెలిపారు. రిటైర్డ్ కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అషిమ్ కుమార్ రే నేతృత్వంలోని ప్యానెల్ సభ్యులు ఈ విచారణను నిర్వహిస్తారని వారు తెలిపారు. భారతదేశంలోని అతిపెద్ద ఫుట్‌బాల్ అరీనాలలో ఒకటైన స్టేడియంలో జరిగిన తనిఖీలో ముగ్గురు సభ్యుల బృందం విరిగిన ప్లాస్టిక్ కుర్చీలు, వక్రీకృత మెటల్ బారికేడ్లు, చెత్తాచెదారంతో నిండిన గ్యాలరీలను పరిశీలించిందని తెలిపారు. కోల్‌కతా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తిజస్టిస్ అషిమ్ కుమార్ రే నేతృత్వంలోని కమిటీ సభ్యులు, మెస్సీ వివేకానంద యువ భారతి క్రీడాంగణంలోకి ప్రవేశించిన ప్రదేశం నుండి తమ తనిఖీని ప్రారంభించి, స్టేడియం లోపల అతని కదలికలను గుర్తించడానికి ప్రయత్నించారని అధికారులు తెలిపారు.





# పాక్‌ను చిత్తు చేసిన భారత్

అండర్–19 ఆసియాకప్(2025)లో భారత్ బోణీ కొట్టింది. భారీ అంచనాల మధ్య బరిలోకి దిగిన భారత్ 90 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన పాక్ ఫీల్డింగ్ ఎంచుకుంది. వర్షం కారణంగా మ్యాచ్ ను 49 ఓవర్లకు కుదించారు. సీనియర్, మహిళల జట్ల తరహాలోనే ఈ మ్యాచ్ లోనూ బీసీసీఐ నో షేక్ హ్యాండ్ విధానాన్నే కొనసాగించింది. ఫలితంగా టాస్ సమయంలోనూ, మ్యాచ్ ముగిసిన తర్వాత భారత క్రికెటర్లు పాక్ ప్లేయర్స్ తో షేక్ హ్యాండ్ కు నిరాకరించారు. అయితే బ్యాటింగ్ లో భారత్ తడబడి నిలబడింది. ఫామ్ లో ఉన్న వైభవ్ సూర్యవంశీ నిరాశపరిచాడు. కేవలం 5 రన్స్ కే ఔటయ్యాడు. కెప్టెన్ ఆయుశ్ మాత్రే, హైదరాబాద్ ప్లేయర్ ఆరోన్ జార్జ్ జట్టును ఆదుకున్నారు.వీరిద్దరూ నిలకడగా ఆడుతూ 49 రన్స్ జోడించారు. మాత్రే 38 రన్స్ కు ఔటవగా.. ఆరోన్ జార్జ్ కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఆరోన్ జార్జ్ 85, కనిష్క్ చౌహాన్ 46 పరుగులతో రాణించారు. దీంతో భారత్ అండర్ 19 జట్టు 240 పరుగులకు ఆలౌటైంది. ఛేజింగ్ లో భారత బౌలర్లు విజృభించారు. దీపేశ్ దేవంద్రన్, కనిష్క్ చౌహాన్ మూడేసి వికెట్లతో పాక్ ను దెబ్బకొట్టారు. పాక్ టాపార్డర్, మిడిలార్డర్ బ్యాటర్లను త్వరగానే పెవిలియన్ కు పంపారు. హుజైఫా 70 పరుగులతో పోరాడినా ఫలితం లేకపోయింది. చివరికి పాక్ అండర్ 19 జట్టు 150 పరుగులకు ఆలౌటైంది. ఈ టోర్నీలో భారత్ కు ఇది రెండో విజయం. తర్వాతి మ్యాచ్ లో మంగళవారం మలేషియా అండర్ 19 జట్టుతో భారత్ తలపడుతుంది.

# యశస్వి జైస్వాల్ సూపర్ సెంచరీ..



విశాఖపట్నం వేదికగా.. భారత జట్టు దక్షిణాఫ్రికా మధ్య ఇటీవల జరిగిన మూడో వన్డేలో యశస్వి జైస్వాల్ (%ఘుంప్త్రుంజఙ జీుఅంఘ్మిశ్రీ%) ఈ ఫార్మాట్లో తన తొలి సెంచరీ సాధించిన విషయం తెలిసిందే. అదే ఫామ్‌ను కొనసాగిస్తూ.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా హరియాణా, ముంబయికి మధ్య ఆదివారం జరిగిన మ్యాచ్‌లో తుపాన్ ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 48 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. చివరికి 50 బంతుల్లో 101 పరుగుల (16 ఫోర్లు, 1 సిక్స్) వద్ద ఔటయ్యాడు. సర్ఫరాజ్ ఖాన్ (64బీ 25 బంతుల్లో, 9 ఫోర్లు, 3 సిక్సలు) కూడా వేగంగా పరుగులు రాబట్టాడు. దీంతో హరియాణా నిర్దేశించిన 235 పరుగుల భారీ లక్ష్యాన్ని ముంబయి మరో 15 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది.అంతకు ముందు టాస్ గెలిచిన ముంబయి తొలుత బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ ప్రారంభిన హరియాణా నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 234 పరుగులు చేసింది. కెప్టెన్, ఓపెనర్ అనికేత్ కుమార్ (89బీ 42 బంతుల్లో, 10 ఫోర్లు, 6 సిక్సలు), నిశాంత్ సింధు (63లిబీ 38 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్సలు) రాణించారు. సమంత్ జఖర్ (31బీ 14 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సలు) రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగాడు. సుమిత్ కుమార్ (16లి, 4 బంతుల్లో, 4 ఫోర్లు) తాను ఎదుర్కొన్న నాలుగు బంతులను బౌండరీకి తరలించాడు. ముంబయి బౌలర్లలో సాయిరాజ్ పాటిల్ ఒక్కడే 2 వికెట్లు తీసుకున్నారు. మిగతా బౌలర్లు వికెట్లు తీసుకోవడంలో విఫలమయ్యారు. అనంతరం ఛేదనకు దిగిన ముంబయి జట్టులో యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ రాణించారు. వీరు రెండో వికెట్‌కు కేవలం 37 బంతుల్లోనే 88 పరుగులు జతచేశారు. అజింక్య రహానే (21బీ 10 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. అంగ్క్రిష్ రఘువంశీ (7), సూర్యాంశ షిడ్జే (13), కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ (2) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. సాయిరాజ్ పాటిల్ (8లి), అథర్వ అంకోలేకర్ (10లి) పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. దీంతో ముంబయి జట్టు 17.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 238 పరుగులు సాధించి 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. హరియాణా బౌలర్లలో సమంత్ జఖర్ 2, అన్షుల్ కాంబోజ్, ఇషాంత్ భరద్వాజ్, సుమిత్ కుమార్, అమిత్ రాణా తలో వికెట్ తీసుకున్నారు. విశాఖపట్నం వేదికగా.. భారత జట్టు దక్షిణాఫ్రికా మధ్య ఇటీవల జరిగిన మూడో వన్డేలో యశస్వి జైస్వాల్ ఈ ఫార్మాట్లో తన తొలి సెంచరీ సాధించిన విషయం తెలిసిందే. అదే ఫామ్‌ను కొనసాగిస్తూ.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా హరియాణా, ముంబయికి మధ్య ఆదివారం జరిగిన మ్యాచ్‌లో తుపాన్ ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 48 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. చివరికి 50 బంతుల్లో 101 పరుగులు (16 ఫోర్లు, 1 సిక్స్) వద్ద ఔటయ్యాడు. సర్ఫరాజ్ ఖాన్ (64బీ 25 బంతుల్లో, 9 ఫోర్లు, 3 సిక్సలు) కూడా వేగంగా పరుగులు రాబట్టాడు. దీంతో హరియాణా నిర్దేశించిన 235 పరుగుల భారీ లక్ష్యాన్ని ముంబయి మరో 15 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింఅంతకు ముందు టాస్ గెలిచిన ముంబయి తొలుత బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ ప్రారంభిన హరియాణా నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 234 పరుగులు చేసింది. కెప్టెన్, ఓపెనర్ అనికేత్ కుమార్ (89బీ 42 బంతుల్లో, 10 ఫోర్లు, 6 సిక్సలు), నిశాంత్ సింధు (63లిబీ 38 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్సలు) రాణించారు. సమంత్ జఖర్ (31బీ 14 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సలు) రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగాడు. సుమిత్ కుమార్ (16లి, 4 బంతుల్లో, 4 ఫోర్లు) తాను ఎదుర్కొన్న నాలుగు బంతులను బౌండరీకి తరలించాడు. ముంబయి బౌలర్లలో సాయిరాజ్ పాటిల్ ఒక్కడే 2 వికెట్లు తీసుకున్నారు. మిగతా బౌలర్లు వికెట్లు తీసుకోవడంలో విఫలమయ్యారు.అనంతరం ఛేదనకు దిగిన ముంబయి జట్టులో యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ రాణించారు. వీరు రెండో వికెట్‌కు కేవలం 37 బంతుల్లోనే 88 పరుగులు జతచేశారు. అజింక్య రహానే (21బీ 10 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. అంగ్క్రిష్ రఘువంశీ (7), సూర్యాంశ షిడ్జే (13), కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ (2) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. సాయిరాజ్ పాటిల్ (8లి), అథర్వ అంకోలేకర్ (10లి) పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. దీంతో ముంబయి జట్టు 17.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 238 పరుగులు సాధించి 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. హరియాణా బౌలర్లలో సమంత్ జఖర్ 2, అన్షుల్ కాంబోజ్, ఇషాంత్ భరద్వాజ్, సుమిత్ కుమార్, అమిత్ రాణా తలో వికెట్ తీసుకున్నారు.

# బచ్చన్ బ్యూటీకి లక్కీ ఛాన్స్..!



%మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన భాగ్య శ్రీ బోర్స్ సక్సెస్ లు ఉన్నా లేకపోయినా సరే అమ్మడికి అవకాశాలు మాత్రం వరుసగా వస్తున్నాయి. మిస్టర్ బచ్చన్ తర్వాత కింగ్ డం వచ్చి నిరాశపరచింది. ఐతే రీసెంట్ గా అమ్మడు రెండు వారాల గ్యాప్ లోనే రెండు సినిమాలతో వచ్చింది. అందులో ఒకటి కాంత కాగా రెండోది ఆంధ్ర కింగ్ తాలూకా. ఈ సినిమాల కమర్షియల్ లెక్కలు ఎలా ఉన్నా రెండిటిలో భాగ్య శ్రీ గ్లామర్ తో పాటు యాక్టింగ్ కూడా ఇంప్రెస్ చేసింది ఫిమేల్ సెంట్రిక్ సినిమాలో భాగ్య శ్రీ బోర్స్తనలోని నటిని పరిచయం చేసిన భాగ్య శ్రీకి మరిన్ని ఛాన్స్ లు వస్తున్నాయి. ఆల్రెడీ అమ్మడు మరో రెండు సినిమాల్లో డిక్షన్ లో ఉందని తెలుస్తుంది. ఐతే లేటెస్ట్ గా స్వప్న సినిమా బ్యానర్ లో నూతన దర్శకుడు చేస్తున్న ఒక ఫిమేల్ సెంట్రిక్ సినిమాలో హీరోయిన్ గా భాగ్య శ్రీ ఎంపికైందని తెలు స్తుంది. భాగ్య శ్రీకి ఇది నిజంగానే లక్కీ ఛాన్స్ అని చెప్పొచ్చు. ఎందుకంటే వైజయంతి బ్యానర్, స్వప్న సినిమాస్ లో సినిమా అంటే టాప్ క్లాస్ లెవెల్ లో ఉంటాయిఅందులోనూ లేడీ ఓరియెంటెడ్ సినిమా అంటే కెరీర్ ఎర్లీ స్టేజ్ లోనే భాగ్య శ్రీకి ఈ ఛాన్స్ నిజంగానే లక్కీ అని చెప్పొచ్చు.



# బుల్లితెర దేవుళ్ళు.. వెండితెర వెలుగులు..!

%ఈమధ్య స్టార్ సినిమాల్లో ఎక్కువ డివైన్ టచ్ కనిపిస్తుంది. నేషనల్ లెవెల్ లో రిలీజ్ అవుతున్న సినిమాల్లో ఈ ఇంపాక్ట్ ఎక్కువ కనిపిస్తుంది. రామాయణ, మహాభారత కథలతో పాటు కొన్ని ఆధ్యాత్మిక విషయాలను కూడా తెర మీదకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఆల్రెడీ సౌత్ లో తక్కువ కానీ హిందీలో ఇలాంటి కథలను బుల్లితెర ప్రేక్షకులకు అందిస్తూనే ఉన్నారు. అక్కడ మహాభారతం, శ్రీ కృష్ణ లాంటి సీరియల్స్ సూపర్ హిట్ అయ్యాయి. ఇప్పటికీ అక్కడ ఇలాంటి సీరియల్స్ స్మాల్ స్క్రీన్ ఆడియన్స్ ని మెప్పిస్తున్నాయిస్మాల్ స్క్రీన్ పై దేవుని పాత్రల్లో.ఐతే అందులో నటించే నటీనటులు కూడా బాగా ఇంపాక్ట్ చూపిస్తున్నారు. శ్రీ కృష్ణ, మహాభారత్ సీరియల్స్ లో నటించిన సౌరబ్ రాజ్ జైన్ సూపర్ క్రేజ్ తెచ్చుకున్నాడు. ఇక రీసెంట్ గా తరుణ్ ఖన్నా కూడా ఇలాంటి డివోషనల్ రోల్స్ చేస్తున్నారు. ఐతే స్మాల్ స్క్రీన్ పై దేవుని పాత్రల్లో మెప్పించిన వీరిని సినిమాల్లో అలాంటి పాత్రలనే చేసేలా ప్రోత్సహిస్తున్నారుకింగ్ నాగార్జున చేసిన ఓం నమో వెంకటేశాయ సినిమాలో వెంకటేశ్వర స్వామిగా సౌరబ్ రాజా జైన్ చేశారు. ఇక రీసెంట్ గా అఖండ 2 సినిమాలో శివుని పాత్రలో తరుణ్ ఖన్నా నటించారు. సినిమా గురించి అంతా పక్కన పెడితే అఖండ 2 లో తరుణ్ ఖన్నా వచ్చిన పోర్షన్స్ మాత్రం ఇంప్రెస్ చేశాయిస్మాల్ స్క్రీన్ లో ఇలా ఆధ్యాత్మిక సీరియల్స్ చేస్తూ వస్తున్న వాళ్లకి ఇలా స్టార్ ఛాన్స్ లు రావడం లక్కీ అని చెప్పొచ్చు. రాముడు, శివుడు, వెంకటేశ్వరుడు ఇలాంటి పాత్రల్లో ఎవరిని పడితే వాళ్లను పెట్టే అవకాశం ఉండదు. ఆల్రెడీ సీరియల్స్ లో దేవుడిగా ఆడియన్స్ ని మెప్పిస్తున్నారు కాబట్టి ఆ పాత్రలకు వాళ్లనే తీసుకొస్తున్నారునాగార్జున కూడా శిరిడీ సాయి సినిమాలో.ఇదో విధంగా అలాంటి పాత్రలు చేస్తున్న వారికి కూడా మంచి అవకాశం అని చెప్పొచ్చు. ఒకప్పుడు తెర మీద సాయి బాబా అంటే చాలా విజయ చందర్ ని తీసుకొచ్చే వారు. ఐతే మన నాగార్జున కూడా శిరిడీ సాయి సినిమాలో బాబాగా నటించి అదరగొట్టారు. సో బుల్లితెర మీద దేవుళ్లుగా నటిస్తున్న హిందీ నటులను మన తెలుగు మేకర్స్ సరైన పాత్రలకే వాడుకుంటున్నాని చెప్పొచ్చు. అఖండ 2 తో తరుణ్ ఖన్నా టాక్ ఆఫ్ ది టాలీవుడ్ గా మారారు. శివునిగా ఆయన అభినయం ఆకట్టుకుంది. సీరియల్స్ లోనే కాదు ఇలా తెర మీద కూడా వారు చేస్తున్న దేవుళ్ల పాత్రలకు సంబంధించిన నటీనటులు అదరగొట్టేస్తున్నారని చెప్పొచ్చునెక్స్ట్ రాబోతున్న సినిమాల్లో కూడా దేవుళ్ల పాత్రలకు ఇలా సీరియల్ రిఫరెన్స్ లతోనే కాస్టింగ్ తీసుకునే ఛాన్స్ ఉంది. ఎందుకంటే కథలో వారి పాత్ర కీలకం అయినప్పుడు వచ్చే రెండు మూడు సీన్స్ అయినా ఒక ఇంపాక్ట్ చూపించాలి అంటే మాత్రం అది కచ్చితంగా దానిలో ఆల్రెడీ ఇన్వాల్వ్ అయిన నటీనటులే చేయాలి.

# ఉదయించే సూర్యుడి కిరణాలతో పోటీ పడుతున్న బ్యూటీ!



తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అసలే ఆషిక రంగనాథ్ కి అభిమానులు చాలా ఎక్కువ. అలాంటి ఈఅభిమానులను అలరించడానికి నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో కట్టిపడేస్తున్నారు నేటితరం హీరోయిన్స్. ముఖ్యంగా ఈ జనరేషన్ వారే కాదు ముందు జనరేషన్ హీరోయిన్స్ కూడా ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి తెగ ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే అకేషన్ ఉన్నా.. లేకపోయినా అందంగా ముస్తాబయి ఆ ఫోటోలను సోషల్ మీడియా ద్వారా పంచుకుంటున్నారు. సోషల్ మీడియాలో ఫాలోవర్స్ పెరగడం అంటే ఆదాయం కూడా పెరిగినట్టే.. కొంతమంది ఇదే సోషల్ మీడియా వేదికగా కొన్ని బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ వాటి ద్వారా కూడా ఆదాయాన్ని పెంపొందించుకుంటున్నారుఇదిలా ఉండగా తాజాగా ఒక హీరోయిన్ ఉదయాన్నే సూర్యుడి కిరణాలు తాకుతున్న వేళ తన అందాన్ని మరింత రెట్టింపు చేసుకుంది. ఇక తాజాగా ఈ ముద్దుగుమ్మ భిన్న విభిన్నమైన ఫోజులిస్తూ ఫోటోషూట్ నిర్వహించింది. ఆమె ఎవరో కాదు ఆషిక రంగనాథ్. తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అసలే ఆషిక రంగనాథ్ కి అభిమానులు చాలా ఎక్కువ. అలాంటి ఈమె. ఇప్పుడు సూర్యుడితో పోటీ పడుతూ తన అందాన్ని మరింత గ్లోయింగ్ గా మార్చుకుంది. ప్రస్తుతం ఆషికా రంగనాథ్ షేర్ చేసిన ఫోటోలు వైరల్ గా మారుతున్నాయికన్నడ , తమిళ్ భాష చిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఆషికా రంగనాథ్ 2016లో వచ్చిన క్రేజీ బాయ్ అనే చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. రాంబో 2 సినిమాలో ప్రధాన పాత్రతో అందరి హృదయాలు దోచుకున్న ఈమె.. కళ్యాణ్ రామ్ హీరోగా వచ్చిన అమిగోస్ చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమైంది. 2023 ఫిబ్రవరి 10న విడుదల అయిన ఈ సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేదుఇదిలా ఉండగా సినీ ఇండస్ట్రీలో స్టార్ సీనియర్ హీరోలుగా కొనసాగుతున్న చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున వంటి హీరోలు ఆరు పదుల వయసు దాటినా వరుస సినిమాలు ప్రకటిస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ హీరోల పక్కన హీరోయిన్ లు దొరకడం కాస్త కష్టంగానే మారింది. ఇలాంటి సమయంలో ఆషికా రంగనాథ్ లాంటి యంగ్ బ్యూటీస్ స్టార్ హీరోలతో నటించడానికి సిద్ధమవుతూ ఉండడం గమనార్హం . ఇప్పటికే నాగర్జున నటించిన నా సామిరంగా సినిమాలో నటించిన ఆషికా రంగనాథ్ ఇప్పుడు చిరంజీవి విశ్వంభర సినిమాలో కూడా నటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా వచ్చే ఏడాది విడుదల కానుందిఅలాగే మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న ఆర్టీ 76 సినిమాలో తిరుమల దర్శకత్వంలో రవితేజ హీరోగా వస్తున్న ఈ సినిమాకు మొదట అనార్కలి అనే టైటిల్ ని అనుకున్నారు. కానీ ఆ తర్వాత భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే టైటిల్ను ఖరారు చేశారు. ఇక ఇప్పుడు ఈ సినిమాలో డింపుల్ హయతితో పాటు ఆషికా రంగనాథ్ కూడా హీరోయిన్గా నటిస్తోంది.

# ప్లాస్టిక్ అందాల నడుమ ఒరిజినల్ బ్యూటీ



తాజాగా సారా కిల్లర్ లుక్ కి సంబంధించిన ఫోటోషూట్ ఒకటి ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. దురంధర్ బ్యూటీ సంథింగ్ స్పెషల్ గా ఉందంటూ ప్రశంసలు కురుస్తున్నాయినాన్న%-% సినిమాతో బాలనటిగా గొప్ప పేరు తెచ్చుకుంది సారా అర్జున్. తమిళంలో ఈ చిత్రం దైవర్ తిరుమగళ్ పేరుతో విడుదలైంది. విక్రమ్ కుమార్తెగా క్యూట్ సారా నటనకు అభిమానులు ఫిదా అయ్యారు. అయితే సారా ఇప్పుడు అడల్ట్ ఏజ్ లో ప్రవేశించింది. కథానాయికగా కెరీర్ ని ప్రారంభించి తనదైన హవా సాగిస్తోంది. రణ్ వీర్ సింగ్ లాంటి సీనియర్ సరసన దురంధర్ లో సారా నటనకు గొప్ప గుర్తింపు దక్కింది. ఆ ఇద్దరికీ వయసు రీత్యా చాలా వ్యత్యాసం ఉన్నా, సారా తన అద్భుత నటనా నైపుణ్యంతో షో స్టాపర్ గా నిలిచిందురంధర్ 300కోట్ల క్లబ్ లో అడుగు పెడుతోంది. ఈ చిత్రం 500కోట్ల క్లబ్ ని సాధించి ఈ ఏడాదికి ఘనమైన ముగింపును ఇస్తుందని ఆశిస్తున్నారు. ఇలాంటి సమయంలో తన అదృష్టానికి మురిసిపోయిన సారా అర్జున్, ఆమె తండ్రి రాజ్ అర్జున్ దర్శకుడు ఆదిత్య ధర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దురంధర్ సినిమాకి సారాను ఎంపిక చేసిన కాస్టింగ్ ఏజెంట్ ముఖేష్ చాబ్రా రుణం తీర్చుకోలేనిది అంటూ సారా, ఆమె తండ్రి రాజ్ అర్జున్ ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం బ్లాక్ బస్టర్ హీరోయిన్ గా సారా పేరు మార్మోగుతోంది. ఈ సినిమా తర్వాత తన భవిష్యత్ కి ఎలాంటి డోఖా ఉండదనే అంచనాలు వెలువడుతున్నాయిదీనికి తగ్గట్టే సారా ఇప్పుడు సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజ్ చేసింది. నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లతో ఈ యంగ్ బ్యూటీ విరుచుకుపడుతోంది. తాజాగా సారా కిల్లర్ లుక్ కి సంబంధించిన ఫోటోషూట్ ఒకటి ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. దురంధర్ బ్యూటీ సంథింగ్ స్పెషల్ గా ఉందంటూ ప్రశంసలు కురుస్తున్నాయిసారా అర్జున్ అమిత్ అగర్వాల్ రూపొందించిన ఫ్యూచరిస్టిక్ గౌనులో ఎంతో అందంగా కనిపిస్తోంది. ఆ దుస్తులలో సాహసోపేతమైన ఆవిష్కరణలు, విభిన్నమైన శైలులు ఆకట్టుకుంటున్నాయి అంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. ఈ లుక్ పరిశీలిస్తే, మోడ్రన్ స్టైల్ కి, కళాత్మక వైబ్ ని తీసుకురావడంలో సారా ఆత్మవిశ్వాసం ప్రధాన పాత్రను పోషించింది. బాలీవుడ్ లో నేపో కిడ్స్ మధ్య అందాల సారా ప్రతిభతో దూసుకుపోవడం ఖాయంగా కనిపిస్తోంది. చాలా ప్లాస్టిక్ ముఖాల మధ్య సారా నిజమైన అందంతో కట్టి పడేయబోతోంది అంటూ ఫ్యాన్స్ కీర్తిస్తున్నారు.

## పవన్ 'ఉస్తాద్'..

# కథ విషయంలో అంత జరిగిందా?



ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతుండగా.. రీసెంట్ గా మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ ను స్టార్ట్ చేశారు. అందులో భాగంగా రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ దేఖ్లేంగే సాలా సాంగ్ అందరినీ ఆకట్టుకుని దూసుకుపోతోందిటాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఈ ఏడాదిలో హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాలతో సందడి చేసిన ఆయన.. ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో థియేటర్స్ లోకి రానున్నారు. వచ్చే ఏడాది ఆ మూవీ గ్రాండ్ గా విడుదల అవ్వనుంఅయితే ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతుండగా.. రీసెంట్ గా మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ ను స్టార్ట్ చేశారు. అందులో భాగంగా రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ దేఖ్లేంగే సాలా సాంగ్ అందరినీ ఆకట్టుకుని దూసుకుపోతోంఆ పాటను విడుదల చేయడానికి ఈవెంట్ ఏర్పాటు చేయగా.. సినిమా కోసం హరీష్ శంకర్ మాట్లాడారు. నిజానికి ఉస్తాద్ భగత్ సింగ్ అప్పుడెప్పుడో స్టార్ట్ అయ్యి.. ఆలస్యమవుతూ వచ్చి ఇప్పుడు రిలీజ్ కు సిద్ధమవుతోంది. దానికి తోడు తేరీ సినిమా రీమేక్ అంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు ఆ విషయాలపై డైరెక్టర్ హరీష్ శంకర్ స్పష్టత ఇచ్చారుసినిమాకు సంబంధించి ఇప్పటి వరకు ఎన్నో వార్తలు వచ్చాయని, పవన్ కళ్యాణ్ వల్ల మూవీ లేట్ అయిందని తప్పుడు కథనాలు వచ్చాయని చెప్పారు. కానీ ఆయన వల్ల అస్సలు ఆలస్యం కాలేదని తెలిపారు. కథ విషయంలో మార్పులు వల్లే సినిమా బాగా లేట్ అయిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే పలుమార్లు స్టోరీ ఛేంజ్ చేశామని అన్నారసినిమాలో పవన్ ను కాలేజీ స్టోరీలో చూపించాలని ఫిక్స్ అయ్యి.. ముందుగా స్టోరీ రాసుకున్నానని తెలిపారు. కానీ మొత్తం అయ్యాక ఎందుకో క్లాసీగా అనిపించిందని అన్నారు. అందుకే దాన్ని డ్రాప్ చేశామని అన్నారు. ఆ తర్వాత కోవిడ్ పాండమిక్ వల్ల ఇబ్బంది పడ్డానని చెప్పిన ఆయన.. ఆ తర్వాత కోలుకున్నట్లు హరీష్ శంకర్ తెలిపారుఇక అప్పుడు పవన్ తో రీమేక్ చేద్దామని ఫిక్స్ అయ్యానని, కానీ ఆ స్టోరీపై చాలా డౌట్స్ వచ్చినట్లు పేర్కొన్నారు. దీంతో ఇంకో కథను రాసుకున్నానని తెలిపారు. తద్వారా రీమేక్ కాదని పరోక్షంగా స్పష్టం చేశారు. ఏదేమైనా పవర్ స్టార్ కు తగ్గ స్టోరీతో సినిమా చేసినట్లు వెల్లడించారు. పవన్ కళ్యాణ్ సహకారంతో చాలా స్పీడ్ గా మూవీ షూటింగ్ పూర్తి చేశామని తెలిపారు. ఆయన వల్ల త్వరగా కంప్లీట్ అయిందని చెప్పారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు తెగ చక్కర్లు కొడుతున్నాయి.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com